

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

దేశ ప్రజల సమైక్యత కోసం గాంధీజీ తన ప్రాణలను త్యాగం చేశారు. కుల, మత భేదాలకు చోటివ్వకుండా కలిసికట్టుగా ప్రగతి దారిలో నడవడమే మహాత్మునికి మనమందించే నివాళి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# హోరెత్తిన జనసంద్రం



**లోకేష్ దృష్టికి సమస్యల వెల్లువ!**
**నేనున్నానని అభయమిస్తూ ముందుకు**
**కర్నాటక భూభాగంలోనూ ఘనస్వాగతం**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రోజురోజుకూ ప్రజాస్పందన అంతకంతకూ పెరుగుతోంది. మూడురోజులపాటు కుప్పం నియోజకవర్గంలో సాగిన పాదయాత్ర 4వరోజైన సోమవారం పలమనేరు నియోజకవర్గంలో ప్రవేశించింది. పలమనేరు నియోజకవర్గంలో యువనేతను చూసేందుకు జనం రోడ్లవెంట బారులు తీరడంతో ప్రధాన కూడళ్లు జనంతో కిటకిటలాడాయి. పలమనేరు నియోజకవర్గం వి.కోట సెంటర్‌లో యువతీయువకులు లోకేష్‌ను చూడగానే పూలువర్షం కురిపిస్తూ బాణాసంచా కాల్చి కేరింతలు కొట్టారు. దారిపొడవునా మహిళలు హారతులతో నీరాజనాలు పలికారు. కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం చెల్దిగానిపల్లి క్యాంప్ సైట్ నుంచి 4వరోజు పాదయాత్ర ప్రారంభించే ముందు మహాత్మాగాంధీ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత తనని కలవడానికి వచ్చిన ప్రజలు, అభిమానులు, కార్యకర్తల్ని కలిసి సెల్ఫీలు దిగారు. కుప్పం నియోజకవర్గంలో దాదాపు 1.5 కిలోమీటర్ల పాదయాత్ర అనంతరం వి.కోట మండలం అన్నవరం వద్ద పలమనేరు నియోజకవర్గంలో ప్రవేశించగానే మహిళలు ఎదురేగి హారతులిస్తూ ఘనస్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తూ గజమాలలతో నీరాజనాలు పలికారు. పాదయాత్ర దారిలో పలువురు వృద్ధమహిళలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. పడిగల కుప్పం మల్బరీ రైతులు కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.



హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీపిత వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన నారా చంద్రబాబు నాయుడు

# అధికారమిస్తే ప్రతియేటా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్



రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అధికారమిస్తే ప్రతిఏటా నోటిఫికేషన్ జారీచేసి ఖాళీ ఉద్యోగాలు భర్తీచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. వి.కోటలోని జిఎంఆర్ కళ్యాణ మండపంలో యువతీయువకులతో ముఖాముఖి సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. విద్య వ్యవస్థలోనూ మార్పులు తెచ్చి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం. దేశ, రాష్ట్ర భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది, యువత పోరాటానికి మద్దతుగా నిలబడేందుకే యువగళం కార్యక్రమాన్ని ప్రారంభించా. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధిని రివర్స్ లో శరవేగంగా తీసుకెళ్తున్నారు.




సీ.బీ.ఐ గొడవ గురించేగా!

# యువనేతతో రెడ్డి వర్గీయుల భేటి

పలమనేరు నియోజకవర్గ వి.కోట మండలం కొంగటం పంచాయితీ కోరుకుంటలో రెడ్డి సామాజికవర్గ నేతలు లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. రెడ్డి సామాజికవర్గ కార్పొరేషన్ కు నిధులు కేటాయించి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన తాము గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వ్యవసాయాన్ని ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేయాలని. రైతులకు రాయితీపై వ్యసాయ పనిముట్లను అందించాలని కోరారు. 5 ఎకరాల్లోపు భూమి ఉన్నా ప్రభుత్వ పథకాలు వర్తించడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తమ కుటుంబాల్లోని విద్యావంతులకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించేలా చొరవచూపాలన్నారు. కోళ్లరైతులకు బ్యాంకు రుణాలు ఇప్పించి పౌల్ట్రీరంగ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# దద్దమ్మ సిఎం, చేతగాని మంత్రులు!

దావోస్ పర్యటనకు వెళ్లి పరిశ్రమలు తీసుకురాలేని దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్. ఐటీ,పరిశ్రమలశాఖ మంత్రి అమర్నాథ్ ఈ రాష్ట్రానికి అవసరమా? దావోస్ లో చలి ఎక్కువగా ఉందని వెళ్లలేదని మంత్రి చెప్పడం సిగ్గుచేటు. జగన్ పాలనలో 35లక్షల మంది యువత నిరుద్యోగులుగా మిగిలిపోయారు. బాబాయ్ మర్డర్ కేసులో సీబిఐకేసు నుంచి అవినాష్‌ను కాపాడేందుకే జగన్ డిల్లీ వెళుతూ తరువాయి 2లో

చైతన్యరథం
https://www.telugudesam.org/

తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా నారా లోకేష్ చేపట్టి, పూర్తి చేసిన ప్రజాపయోగ కార్యక్రమాలు నిరుపమానమైనవి. వాటి గురించి ఈ వ్యాసంలో వివరిస్తున్నారు పంచాయితీ రాజ్ మాజీ కార్యదర్శి బి రామాంజనేయులు.

# రాష్ట్రాభివృద్ధిలో లోకేశ్ చెరగని ముద్ర

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర అర్హతపై మంత్రులు, ఎమ్మెల్యేలు చేస్తున్న వెకిలి వ్యాఖ్యలు చూస్తుంటే వారి జ్ఞానం ఏపాటిదో స్పష్టమవుతోంది. పది సంవత్సరాల పాటు పార్టీ నిర్మాణంలో పనిచేసి, కార్యకర్తల భూమికను గుర్తించి, వారి సంక్షేమానికి ప్రత్యేకంగా నిధి కేటాయించి, అనేక కార్యక్రమాలు చేపట్టి సామాన్య కార్యకర్తగా పని చేసిన అనుభవజ్ఞుడు నారా లోకేశ్. అంతేకాదు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు ఐటీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ మంత్రిగా పని చేసిన మూడు సంవత్సరాలలో రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ముఖ చిత్రాన్ని మార్చిన ప్రజ్ఞాశీలి, పరిపాలనాదక్షుడు. దేశంలో అన్ని రాష్ట్రాలలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో ఉంది. కాని ఒక్క ఏపీలో మాత్రమే 26 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను గ్రామీణ ప్రాంతాల్లో వేయించిన ఘనత నారా లోకేశ్‌కే దక్కుతుంది. స్వతంత్ర్యం వచ్చినప్పటి నుండి 70 సంవత్సరాల్లో 24 వేల కి.మీల సిమెంట్ రోడ్లు రాష్ట్రంలో ఏర్పాటైతే, నారా లోకేశ్ కేవలం 3 సంవత్సరాల్లో 26 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయడం ఆయన పరిపాలనా దక్షతకు నిలువెత్తు నిదర్శనం.



1 సాంప్రదాయ వీధి దీపాల స్థానంలో 28లక్షల ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేసి, దేశంలోనే ఏపీని అగ్రస్థానంలో నిలిపారు. గతంలో వీధి దీపాల నిర్వహణకు పంచాయతీలు పడుతున్న కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపించిన విజనరీ నారా లోకేశ్.

2 ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించే బృహత్తర కార్యక్రమానికి ప్రణాళిక చేపట్టి, మంచినీటి కోసం కుళాయిల దగ్గర అక్కచెల్లెమ్మల అవస్థలకు, కిలోమీటర్ల దూరం బిందెలతో మంచినీటిని తెచ్చుకునే దుస్థితికి చరమగీతం పాడారు. ఈ పథకాన్నే ఆదర్శంగా తీసుకుని దేశంలో అన్ని రాష్ట్రాల్లో మోదీ ప్రభుత్వం "జల్ జీవన్" మిషన్ ను అమలు చేసి, మన రాష్ట్రానికి కూడా రూ.9 వేల కోట్లు తన వాటాగా ఇచ్చింది. కానీ వైసీపీ ప్రభుత్వ వాటాగా ఇవ్వాల్సిన 50శాతం నిధులు ఇవ్వకపోవడంతో ఇప్పటికీ 36 లక్షల ఇళ్లకు మంచినీరు లభించాల్సి ఉండగా.. 2.30 లక్షల ఇళ్లకే కనెక్షన్లు ఏర్పాటయ్యాయి.

3 మూడు సంవత్సరాల్లో 36 లక్షల మరుగుదొడ్లను నిర్మించి ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని కాపాడి దేశంలోనే స్వచ్ఛ భారత్ లక్ష్యాన్ని సాధించిన తొలి మూడు రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపిన ఘనత నారా లోకేశ్‌ది.

4 ఓడీఎఫ్ ప్లస్ (స్వచ్ఛ భారత్ మిషన్ ఫేజ్ 2) కార్యక్రమంలో ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి, చెత్త నుండి సంపద సృష్టించే 9600 కేంద్రాలను ఏర్పాటు చేసి వర్మీ కంపోస్టు తయారు చేసి డ్వాక్రా సంఘాల ద్వారా రైతులకు పంపిణీ చేయించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ కేంద్రాలను మూసి వేసి, చెత్తపై పన్ను వేస్తూ ప్రజల్ని పీడిస్తున్నారు.

స్వతంత్ర్యం వచ్చినప్పటి నుండి 70 సంవత్సరాల్లో 24 వేల కి.మీల సిమెంట్ రోడ్లు రాష్ట్రంలో నిర్మిస్తే, నారా లోకేశ్ కేవలం 3 సంవత్సరాల్లో 26 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మాణం చేయడం ఆయన పరిపాలనా దక్షతకు నిలువెత్తు నిదర్శనం.

5 13, 14వ ఆర్థిక సంఘం నిధులను సకాలంలో తెప్పించడమే కాకుండా పెర్ఫార్మెన్స్ గ్రాంటుగా సుమారు రూ.12 వేల కోట్లను పంచాయతీల ఆర్థిక పరిపుష్టి కోసం కేటాయించి, స్వపరిపాలన అందించారు. వైసీపీ ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.9,600 వేల కోట్లను దారి మళ్లించి, పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసింది.

6 దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తొలిసారిగా 24 శాఖలను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం (కన్వర్జెన్స్) చేసి గ్రామీణ ప్రాంతల్లో గతంలో ఎప్పుడూ లేని విధంగా మౌలిక సదుపాయాలు కల్పించి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసి చూపించారు.

7 వేలాది గ్రామాలను అనుసంధానిస్తూ 13,826 కిలోమీటర్ల WBM రోడ్లు, 2,866 కిమీల బి.టి రోడ్లు నిర్మించారు.

8 రైతాంగానికి అండగా ఎన్టీఆర్ జలసిరి కార్యక్రమం కింద 39,856 ఉచిత బోర్లు ఏర్పాటు చేసి, వాటికి ఉచితంగా సోలార్/విద్యుత్ కనెక్షన్ అందించారు.

9 45,288 మైనర్ ట్యాంకుల్ని, 31,046 ఊట చెరువుల్ని, 42,458 చెక్ డ్యాముల్ని నిర్మించి రైతులకు నీటి కష్టాలు లేకుండా చేశారు.

10 6,20,500 ఫారం పాండ్స్ తవ్వించి రైతుల పొలాల్లో భూ గర్భ జలాలను పెంచిన రైతు బాంధవుడు లోకేశ్.

11 రాష్ట్ర వ్యాప్తంగా 5,565 అంగన్వాడీ భవనాలు పూర్తి చేసి, 4,214 భవనాలు వివిధ దశల్లో నిర్మాణాలు సాగించి అంగన్వాడీలకు సొంత భవనాలు అందించారు.

12 2,072 పంచాయతీ భవనాలు, 375 స్త్రీ శక్తి భవనాలు నిర్మించారు.

13 దేశంలో మొట్ట మొదటి సారిగా 2,251 శ్మశాన వాటికలను అభివృద్ధి చేసిన ఘనత నారా లోకేశ్‌దే.

14 124 ప్రభుత్వ స్కూళ్లకు ప్రహరీ గోడలు, 802 స్కూళ్లలో ఆటస్థలాలను అభివృద్ధి చేశారు.

15 ఆక్వారంగంలో 763 చెరువుల్ని తవ్వించి మత్స్యకారులకు అండగా నిలిచారు.

16 గిరిజన ప్రాంతాల్లో 1,127 సోలార్ పవర్ విద్యుత్ పంపుసెట్లు ఏర్పాటు చేసి గిరిజనుల దాహార్తి తీర్చారు.

17 2,39,432 కిలోమీటర్ల పొడవున రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచి గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించారు.

18 గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీటి ఇక్కట్లను శాశ్వతంగా అరికట్టాలన్న లక్ష్యంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు శ్రీకారం చుట్టి, నిమ్మకూరులో ప్రారంభించి, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 112 కి.మీలు పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని 2019-24 మధ్య పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు.

19 దేశంలోనే తొలిసారిగా రూ.149కే ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్నెట్, టెలిఫోన్, టీవీ ఛానల్స్ సదుపాయానికి రూపకల్పన చేసి కార్యరూపంలోకి తీసుకొచ్చారు.

20 వివిధ పరిశ్రమల ద్వారా 6,35,000, ఐటీ ద్వారా మరో 30వేలు ఉద్యోగాలు కల్పించడమే కాకుండా, ఐటీ మంత్రిగా దావోస్ లోని పెట్టుబడి దారుల సదస్సులకు హాజరై, విశాఖలో మూడు సార్లు సీఐఐ సదస్సుల్లో పెట్టుబడి దారుల్ని ఆకర్షించి సుమారు రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులతో, 35 లక్షల ఉద్యోగాల కల్పనకు ఎంఓయూలతో భృహత్తర ప్రణాళిక ఏర్పాటు చేశారు.

జాతీయ స్థాయిలో వందలాది అవార్డులు, రివార్డులతో పాటు 2018-19 సంవత్సరానికి పర్సన్ ఆఫ్ ది ఇయర్ స్కోచ్ అవార్డు అందుకున్నారు. బిజినెస్ వరల్డ్ మేగజైన్ వారిచే డిజిటల్ లీడర్ ఆఫ్ ది ఇయర్ అందుకున్నారు. ప్రపంచంలో అత్యంత ప్రభావశీలురైన యువ నాయకుల టాప్ 20 జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక భారత రాజకీయ నాయకుడు నారా లోకేశ్. ఇంతటి ప్రజ్ఞాశీలి, ప్రతిభావంతుడు, పరిపాలనాదక్షుడు 4000 కిలోమీటర్లు 400 రోజుల పాదయాత్రకు శ్రీకారం చుట్టి చైత్ర యాత్రను కొనసాగించడం విభజిత ఆంధ్రప్రదేశ్‌కు శుభపరిణామం. వైసీపీ ప్రభుత్వ అరాచక, దోపిడీ, అవినీతి, చేతగాని చర్యల వల్ల 60 సంవత్సరాలు వెనక్కు వెళ్లిన నేపథ్యంలో ఈ పాదయాత్ర చారిత్రక అవసరం. వివిధ ప్రాంతాల భౌగోళిక స్థితి గతులు, ప్రజల ఇబ్బందులు తెలుసుకోవడం, వాటికి పరిష్కార మార్గాలతో పాటు ఆయా ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికల రూపకల్పనకు ఈ రాష్ట్ర యువత భవిష్యత్తుతో పాటు ప్రజల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడుతుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

– డా. బూర్ల రామాంజనేయులు, IAS (Rtd)
HRD Chairman, TDP

చైతన్యరథం
https://www.telugudesam.org/

నారా లోకేష్ యువగళం యాత్రతో వైసిపిలో వణుకు పడుతోంది. ఏమీ చేయలేకే అచ్చెన్నాయుడుపై కేసు పెట్టారు. వైసిపి ఎన్ని కేసులు పెట్టినా టిడిపి నేతలు భయపడరు.
-గొల్లపల్లి సూర్యారావు, మాజీ మంత్రి



## రాజోలులో మహాత్మాగాంధీ వర్ధంతి



మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు తదితరులు

జాతిపిత మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు తాటిపాక, రాజోలు గ్రామాలలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా శ్రీనివాస్, బేతినీడి శ్రీనివాస్, పొన్నమండ కొండబాబు, మోకా పార్వతి, మట్టపర్తి లక్ష్మి, షేక్ ఇస్మాయిల్, చాగంటి స్వామి, కడలి వెంకట రమణా రావు, గుద్దటి చిట్టబ్బాయ్, నార్కెడమిల్లి విష్ణు, బోళ్ల రాజేష్, కరప భద్ర, పిన్నింటి ఆదినారాయణ, బేతినీడి నాగేశ్వరరావు, రావి మురళీకృష్ణ, నామన రాధాకృష్ణ మనోహర్, కొల్లు బాలకృష్ణ, దేవళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళంలో శేషు, బూసా అడుగులు



రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలనకు చరమ గీతం పాడాలని అందుకు యువత ముందుకు రావాలని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పిలుపునిచ్చారని ఆయన వెంట యాత్రలో పాల్గొన్న టీడీపీ నేతలు తెలిపారు. పాదయాత్ర మూడో రోజు రాష్ట్ర కార్య దర్శి దాసరి శ్యాం చంద్ర శేషు, బూసా సత్యనారాయణ లోకేష్‌తో కలిసి నడిచి నట్టు తెలిపారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం నుంచి వచ్చామని చెప్పగా ఆయన అభినందించారని, మనం అధికారంలోకి వస్తాం అని ధీమా వ్యక్తం చేశారని పేర్కొన్నారు. యువగళం యాత్రకు కుప్పం లో అన్ని వర్గాలు స్వాగతం చెప్పాయని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శేషుని ఎంతో ఆత్మీయంగా పలకరించిన లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## బాబాయ్ హత్య కేసులో అవినాష్ రెడ్డిని రక్షించుకునే యత్నం

– ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో గన్ని

రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని, బాబాయ్ హత్య కేసులో జగన్ తమ్ముడు, ఎంపీ అవినాష్‌రెడ్డిని రక్షించుకోవడానికి సమయం అంతా వెచ్చిస్తున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ఆరోపించారు. భీమడోలు శివారు లింగంపాడులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీపీఎస్ సొమ్ములు మాయం చేసి ఉద్యోగులను మోసం చేస్తున్నారని లింగంపాడులో గత ప్రభుత్వంలో చేపల వేట ఆధారంగా జీవించే మత్స్య కారులకు మోపెడ్‌లు, వ్యానులు, వలలు, ఇవ్వడం జరిగిందని, నేడు అవన్నీ పక్కనపెట్టి బటన్ నొక్కే కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. లోకేశ్ పాదయాత్రలో తెలుగుదేశం నేతలపై కేసులు పెట్టడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కార్యక్రమంలో నాయకులు శిరిబత్తిన కొండ బాబు, పెద్దిరాజు, పుల్లయ్యనాయుడు, సురేష్, యుగం ధర్, జాన్ ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాక్షస పాలన అంతానికే యువగళం

- యాత్ర విజయవంతంకు దేవాలయాలు, చర్చిల్లో ప్రార్థన
- రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో ప్రారంభించిన పాదయాత్ర 400 రోజులు 4000 కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి చేయాలని రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు ఆడబాల వెంకటేశ్వరరావు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా రంగవల్లి నగర్ లోని చర్చిలో పాస్టర్ యేసుపాదం ప్రత్యేక ప్రార్థన నిర్వహించి అక్కడ ఉన్న పేదవారికి దుప్పట్లు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అక్కడే ఉన్న హాస్టల్ విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి వారితో కలిసి సహబంతి భోజనాలు చేశారు. అడబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర విజయవంతం కావా,ఆయన ఆరోగ్యం బాగుండాలని ప్రార్థించాలని కోరారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పరిపాలన అంతమొందించడానికి లోకేష్ బాబు యువ గళం పాదయాత్ర చేస్తున్నారని ఆయనకు ఆ ప్రభువు ఆశీస్సులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, పీలా మహేష్, బొల్లం రెడ్డి రామకృష్ణ, అడబాల పెద్దబాబు, మండపాక అప్పన్న దొర, దాట్ల రమేష్, మండపాక పెద్దకాపు, అడపా బూరయ్య, అడబాల సత్యనారాయణ, వెలిశెట్టి బుజ్జి, డ్రిల్ మాస్టర్ శ్రీను, మండపాక శ్రీ బాబు, అడబాల సూరిబాబు, మండపాక పెద్ద, గుర్రాల వెంకటరమణ, చనిబోయిన నూక రాజు, అడబాల పకీరయ్య, మండపాక సుబ్రహ్మణ్యం, నీలం నాగులు, చేదులూరి పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం విజయవంతం కావాలి:జ్యోతుల



సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతుల నెహ్రూ, అడబాల వెంకటేశ్వరరావు తదితర పార్టీ నాయకులు

రాష్ట్రంలో రాక్షసపాలన అంతమొందించడానికి లోకేశ్ యువగళం పాదయాత్ర చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పేరుతో ఈనెల 27న ప్రారంభించిన పాద యాత్ర దిగ్విజయంగా పూర్తిచేయాలని రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రంగవల్లినగర్‌లోని చర్చిలో పాస్టర్ యేసుపాదం ప్రత్యేక ప్రార్థనలు చేసి పేదవారికి దుప్పట్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. హాస్టల్ విద్యార్థులకు భోజనాల ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్‌వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన్‌రావు, జీను మణిబాబు, పీలా మహేష్, బొల్లంరెడ్డి రామకృష్ణ, అడబాల పెదబాబు, మండపాక అప్పన్నదొర, దాట్ల రమేష్, మండపాక పెదకాపు, అడపా బూరయ్య, అడబాల సత్యనారాయణ, వెలిశెట్టి బుజ్జి, డ్రిల్ మాస్టర్ శ్రీను, మండపాక పెద,గుర్రాల వెంకటరమణ, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జయమంగళ కారును ఢీకొట్టిన మరో కారు: తప్పిన ప్రమాదం

మాజీ ఎమ్మెల్యే కైకలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ జయమంగళ వెంకటరమణకు పెను ప్రమాదం తప్పింది. వ్యక్తిగత పనిపై వెళ్లి భీమవరం నుంచి కైకలూరు



వస్తుండగా కైకలూరు మండలం ఉప్పుటేరు వద్ద ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని బొలెరో వాహనం జయమంగళ కారును ఢీకొట్టి పరారయ్యారు. జయమంగళ డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. కారు ముందు భాగం పాక్షికంగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంపై కైకలూరు రూరల్ పోలీసులకు మాజీ ఎమ్మెల్యే జయమంగళ ఫిర్యాదు చేయడంతో ఎస్సై చల్లా కృష్ణ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

# చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే చీకటి జీవో

తుని పట్టణం,కొండవారిపేట 2వ వార్డులో వార్డు టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తుని టీడీపీ ఇంచార్జ్ యనమల కృష్ణుడు పాల్గొని డా.బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, లోకేష్ ర్యాలీలకు, సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి చీకటి జీఓ రిలేజ్ చేశాడన్నారు. దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైయస్సార్ పార్టీ ఈ మూడున్నర సంవత్సరాలలో ఎక్కువ అన్యాయం చేసింది దళితులకే. గత ప్రభుత్వం పేదలకు క్రిస్మస్ కానుక ఇచ్చింది. ఈ ప్రభుత్వం క్రిస్మస్ కానుక రద్దు చేసింది. మొత్తంగా 27 దళిత పథకాలు రద్దు చేశాడు. అదే విధంగా ఎస్సీ కార్పొరేషన్ నిధులు దారి మళ్ళించి,దాడులు చేస్తున్న ఏకైక పార్టీ వైయస్సార్ పార్టీ. మళ్ళీ తెలుగుదేశం పార్టీ వస్తే ఈ దళిత పథకాలు అన్ని యథావిధిగా కొనసాగిస్తామని గ్రామంలో మహిళలకు, ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తుని పట్టణ టీడీపీ ప్రెసిడెంట్ యినుగంటి సత్యనారాయణ, మళ్ల గణేష్, అప్పన రమేష్, కుక్కడపు బాలాజీ, దిబ్బ శ్రీను, లంక సునీల్, అల్లు రాజు, దంతులూరి శ్రీనివాసరాజు, తాటిక నారాయణ రావు,బోడపాటి అప్పారావు,గుటాల అప్పారావు, తాటిక సురేష్, పోతల రాంబాబు, షేక్ వల్లి, చోడిశెట్టి శేషగిరి, చోప్పా సత్యనారాయణ, చందక గురుమూర్తి, తోలేం ప్రసాద్,కర్రి శివ, కొల్లుబోయిన కృష్ణ, కిల్లాడ గిరి, మామిడి దాసు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



"టీడీపీ కార్యకర్తలు. నాయకులపై అన్యాయంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఇక చూస్తూ ఊరుకునేది లేదు. వారికి వీరసింహారెడ్డి సినిమా చూపిస్తాం.

- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

# సత్యం, అహింసలతో ప్రపంచానికి గాంధీజీ మార్గదర్శనం: పత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెదేపా నేతల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ గారి 75వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మాజీ మంత్రి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లా రావు , మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి. అనంతరం ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. తదుపరి పార్టీ నేతలు కూడా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్ అధ్య క్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, సత్యం, అహింస అనే ఆయుధాలతో గాంధీజీ ప్రపంచానికి కొత్త దారి చూపి మహాత్ములయ్యారని. అందుకే ప్రపంచ దేశాలకు గాంధీ యిజం ఇప్పుడొక పాఠమైందని. గాంధీజీ సిద్ధాంతాలు నేటి




గాంధీజికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రత్తిపాటి పుల్లారావు. టీడీపి నేతలు

పాలకులు. ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రపంచదేశాలకే అనుసరణీయం. భారతీ యులుగా.. గాంధీజీ నమ్మిన సిద్ధాంతా లను ఆచరించినప్పుడే. ఆశయాలను నెరవేర్చినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అని పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు. ముఖ్య నాయకులు,పార్టీ నాయకులు, వివిధ హొదాల్లో ఉన్న నాయకులు. టీడిపికౌన్సిలర్స్, వార్డు అధ్యక్షులు/సెక్రెటరీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శాసన మండలి సభ్యులు బచ్చుల అర్జునుడుని పరామర్శించిన మాజీ మంత్రి దేవినేని ఉమా, పార్టీ నేతలు. అర్జునుడు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన టీడిపి నేతలు



అధికార పార్టీ నేతల అరాచకాలను తట్టుకోలేక కంచికచర్ల మండలం కీసర గ్రామానికి చెందిన టీడిపి నేత యర్రగొర్ల విజయ్ పురుగుల మందు తాగి నందిగామ హాస్పిటల్‌లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న విజయ్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .



## విజయ్‌పై తప్పుడు కేసులో అన్యాయం: టిడిపి నేతలు

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పైన పెట్టిన సిఐడి అక్రమ కేసును ఖండిస్తూ గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధ్వరంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర. రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు,టిడిపి కార్పొరేటర్లు ఇరంటి వరప్రసాద్,కొమ్మినేని కోటేశ్వ రావు, తెలుగు యువత . ఐటీడీపీ అను బంధసంఘాల నేతలు పాల్గొన్నారు.



## శాంతి దూత గాంధీ: బోడే ప్రసాద్

పోరంకి గ్రామ ప్రధాన కూడలి వద్ద పెనమలూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మాగాంధీ 75వ వర్ధంతి కార్యక్రమంలో మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించిన పెనమ లూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ బోడె ప్రసాద్, తదితరులు పాలొ న్నారు. అనంతరం బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు.

# తారకరత్న త్వరగా కోలుకోవాలని పూజలు

నందమూరి తారకరత్న త్వరగా కోలుకోవాలని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ప్రతిపాటి పుల్లారావు. నారా లోకేష్ పాదయాత్రలో వేసే ఒక్కొక్క అడుగు వైసీపీ ప్రభుత్వానికి బుల్లెట్‌లా గుచ్చుకుంటుంద ని ఆయన అన్నారు. నారా లోకేష్ బాబు చేసే పవిత్ర మైన పాదయాత్రను కేబినెట్‌లో వున్న మంత్రులు అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. అలివిగాని హామీలు ఇచ్చి వైసీపీ అధికారంలోకి వచ్చిందని. నారా లోకేష్ అలాంటి హామీలు ఇవ్వ టం లేదన్నారు. లోకేష్ పాదయాత్ర విజయవంతం అయితే రానున్న ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యేకు కూడా డిపాజిట్లు దక్కవని పుల్లారావు అన్నారు.. కేబినెట్‌లో ఇప్పుడున్న ఏ ఒక్క మంత్రికి కూడా లోకేష్‌ని విమర్శించే అర్హత లేదన్నారు. తాడేపల్లి ప్యాల ెస్ నుంచి వచ్చిన ఆదే శాలను, పోలీసులు పాటిస్తూ బడుగు, బలహీన వర్గాలకు చెందినఅయ్యన్న పాత్రుడు, చింతకాయల



విజయ్‌ను ఇబ్బ ంది పెడుతున్నారని ప్రశ్నించారు.. ఈ రోజు వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచ కాలను, దౌర్జన్యాలను ఎప్పటిక ప్పుడు సోషల్ మీడియా ద్వారా తెలియజేసే వారి పై అక్రమ కేసులు పెట్టీ భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు.

# గాంధీజీ శాంతి మార్గం ఆచరణీయం: సౌమ్య



నందిగామ పట్టణం కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య సోమవారం నాడు ఉదయం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణ తెదేపా కౌన్సిలర్లు మరియు తెదేపా నేతలతో కలిసి మహాత్మా గాంధీచిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె మాట్లడుతూ.. జాతిపిత గాంధీ మహాత్ముని భావాలు దేశ ప్రజల మనసులో ఇంకా మెదలుతూనే ఉన్నాయి. ఏ దేశమైన ఒక క్రొత్త అణ్వా యుధాన్ని తయారు చేసుకొని తన అమ్ముల పొదిలో వేసుకొని ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిద్దామా అని చూస్తున్న రోజుల్లో "శాంతి అహింస" అనే సరిక్రొత్త ఆయుధాలని సృష్టించి ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడయ్యాడు మన బాపూజీ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి జాతిపిత అయ్యారు.

## గాంధీకి ఘన నివాళి

జగ్గయ్యపేట పట్టణం బంగారపుకోట్ల సెంటర్ వద్ద మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు ఆధ్వర్యంలో గాంధీజి వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదట పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యం, అహింసలనే ఆయుధాలుగా చేసుకొని స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుడని. మనం ఈ రోజు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నా మంటే దానికి కారణం జాతిపిత మహాత్మా గాంధీ అని ఆయన అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు.కానురి.కిషోర్. కర్రి.చిన్నా.వార్డు కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి.పెరం సైదేశ్వర రావు. నకిరీకంటి.వెంకట్.నాయకులు. గుంజా.నరసయ్య.పద్మనాభుని. కుటుంబరావు.కర్ల.జోజి. మారేపల్లి సౌరి. పున్నా. ఉపేంద్ర. బసోజు. శశిధర్,గంజి.కొండలు.గుగులోతు. సొమ్లా తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కోస్తా

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరే గోడ మీద పిల్లులను చేర్చుకునేది లేదు. వైసిపి దుర్మార్గ పాలనకు చివరి రోజులు వచ్చాయి.
-పోలంరెడ్డి దినేష్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి



## మా పార్టీ కుటుంబ సభ్యులను కోల్పోవడం బాధాకరం

- మృతుల పిల్లల చదువు బాధ్యత పూర్తిగా పార్టీదే
- షేక్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు



సమావేశంలో మాట్లాడుతున్న అజీజ్

గత నెల 28న కందుకూరులో జరిగిన చంద్రబాబు పర్యటనలో మృతి చెందిన 8 మంది కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన అనంతరం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంఛార్జి అబ్దుల్ అజీజ్, కందుకూరులోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వర రావు, మాజీ శాసన సభ్యులు దివి శివరాం లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, కందుకూరులో జరిగిన చంద్రబాబు పర్యటనలో దురదృష్టకర సంఘటన జరిగిందని. ఎనిమిది 8 మంది పార్టీ కుటుంబ సభ్యులను కోల్పోవడం బాధాకరమైన విషయమని తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పార్టీలు ప్రభుత్వాలు అందరూ కలిసి జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మృతుల కుటుంబాలకు జరిగిన లోటును తీర్చలేమని అన్నారు. మానవతా దృక్పథంతో, పార్టీ పెద్దగా, టిడిపి కుటుంబంలో జరిగిన విషాదానికి వారిని ఆదుకోవడం అండగా ఉండటం తమ బాధ్యతని అందులో భాగంగానే నారా చంద్రబాబునాయుడు కుటుంబానికి 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి పక్క రోజే వారికి అందజేశారని తెలిపారు. సంఘటనను ప్రత్యక్షంగా చూశాం కాబట్టి మేమందరం కూడా వారికి ఆర్థిక భరోసా కల్పించాలనుకున్నాం. అందుకే చంద్రబాబు ఇచ్చిన 15 లక్షలకు టీడీపీ నేతలు అందరూ కలిసి మరో 11 లక్షలు కలిపి 26 లక్షలుగా ఒక్కొక్క కుటుంబానికి అందజేశామని తెలిపారు.మృతుల కుటుంబాలలో చదువుకునే పిల్లలు ఎవరైనా ఉంటే వారి పూర్తి బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని చంద్రబాబు వారికి హామీ ఇచ్చి భరోసా కల్పించారని అన్నారు. ఒకరి కుటుంబంలో తమ బిడ్డ ఎమ్మెస్ చదువు తానని చెపితే దానికి చంద్రబాబు అంగీకరించారని. తాము ఎక్కడి వరకు చదువుకుంటే అక్కడి వరకు చదివిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. మృతుల కుటుంబాలకు ఇప్పటి వరకు 18.50 లక్షల రూపా యలు అందజేశారని. నేడు మరో నాలుగు లక్షలు అందజేశామని మిగతా మూడున్నర లక్ష మరో మూడు నాలుగు రోజుల్లో మృతుల కుటుంబాలకు అందజేస్తామని తెలిపారు.

## ఒంగోలులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

ఒంగోలు పట్టణం లో 13వ డివిజన్‌లో "ఇదేంఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం పట్టణ నాయకులు నిర్వహిం చారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఈ ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను పట్టణ నాయుకులు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటువేసి దామచర్ల జనార్దన్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో కొఠారి నాగేశ్వరరావు, రమేష్,గుర్రాల రాజవిమల్, చుండి శ్యాము.బండారు మదన్.కుసుమ కుమారి.ఆళ్ల వెంకటరత్నం,పల్లపోతు వెంకటేశ్వర్లు,పసుపులేటి సునీతా, పెద్దిశెట్టి వరలక్ష్మి,కొక్కిలిగడ్డ లక్ష్మి,అంబూరి శ్రీను,బోడపాటి వెంకటేశ్వర్లు,నల్లమోతు రమేష్, గోపు వీరంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని అర్హతలున్నా.. అందని చేదోడు!

- టిడిపి హయాంలో రూ.లక్ష సబ్సిడీ రుణం అందచేశాం
- టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేణుగోపాల్



అర్హత కలిగిన చేతి వృత్తిదారులకు అందని జగనన్న చేదోడు పథకంపై టిడిపి బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలవలి వేణుగోపాల్ విమర్శించారు. సోమవారం నెల్లూరురోడ్డులో షాపులు వద్ద వేణుగోపాల్ చేతివృత్తిదారులతో కలిసి మాట్లాడుతూ, సోమవారం రాష్ట్రవ్యాప్తంగా బటన్ నొక్కి ప్రారంభించిన జగనన్న "చేదోడు" పథకం ద్వారా నిజమైన చేతివృత్తి చేసే వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని. షాపు ఉన్నవారికి పదివేల రూపాయలు అందజేస్తున్న ప్రభుత్వం. షాపుల్లో రోజువారి కూలీలుగా చేసే వారి దయనీయ పరిస్థితి ఆలోచించడం లేదన్నారు. చేతివృత్తిదారులకు ఈ పథకం ఏమాత్రం ఉపయోగపడలేదని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేతి, కుల వృత్తిదారులకు పదివేలరూపాయలు ఆర్థిక సహాయం గొప్పలు చెప్పుకునే వైసిపి ప్రభుత్వం వృత్తి దారులందరికీ పథకాలు అందేది ఎప్పుడు అని చేతివృత్తిదారులు వాపోతున్నారు. టిడిపి ప్రభుత్వంలో చేతి, కులవృత్తిదారులకు ఒక్కొక్క సభ్యునికి లక్ష సబ్సిడీ రుణం, చంద్రన్న పెళ్లికానుక, ఆదరణ పథకం కింద 10 వేలు, 20 వేలు, 30 వేలు విలువగల ఆధునిక పనిముట్లు అందజేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు వడ్డమాను గురుబ్రహ్మం, బద్వేలుబాబు తదితరులు ఉన్నారు.

## టిడిపి వస్తేనే రాక్షస పాలన అంతం



ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తదితరులు

అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో ఉండటం, అధికారం లేనప్పుడు మరోపార్టీలో చేరుతున్న గోడ మీద పిల్లులను చేరదీసే ప్రసక్తేలేదని టీడీపీ నియోజవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చౌకిచర్లలో ఆదివారం జరిగిన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన పోవాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. అంతకుముందు వరిణి గ్రామంలో టీడీపీ నాయకులు మద్దులూరి రాజన్న, మాజీ సర్పంచు సునీల్ ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలు తిరుపతి సాయి, నట్టంసాయి, వారి అనుచరులు సుమారు 50 మంది టీడీపీలో చేరారు. వారికి దినేష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చెముకుల కృష్ణచైతన్య, మూతూరు శ్రీనివాసులురెడ్డి, చెముకుల శ్రీనివాసులు, దూది విజయరాఘవన్, కుడుముల మల్లికార్జున, సత్యవోలు సత్యంరెడ్డి, గర్రోటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఆరోగ్యమస్తు పేదలకు ఉచిత వైద్యం

మన గూడూరు-మన సునీల్

నారాయణ ఆరోగ్యమస్తు పేరుతో, నారాయణ హాస్పిటల్ వారు పేదలకు అందిస్తున్న ఉచిత వైద్యసేవా మెడికల్ క్యాంప్‌ను ఇందిరా నగర్‌లో ఏర్పాటు చేసి క్యాంప్‌లో డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ ఆధికారప్రతినిధి బిల్లు



ఇందిరానగర్‌లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరం

చెంచురామయ్య, నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి కోసూరు వెంకట క్రిష్ణ, పట్టణ కమిటీ కార్యదర్శి చక్రవర్తి, వార్డు అధ్యక్షుడు చంద్రయ్య,నాయకులు సుధాకర్ రాజు, నాగభూషణం, పెంచలరాజు,బాబు, చైతన్య, చరణ్ తేజ, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయాలి



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేసి, ప్రాజెక్ట్‌ను పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని టిడిపి నాయకులు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పోల్ మేనేజ్మెంట్ కస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి తెలిపారు. మార్కాపురం పట్టణంలోని ఎన్జీఓ హోమ్‌లో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పురోగతి పై అఖిల పక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈప్రాంత వాసుల ఎన్నో ఏళ్ల కల వెలిగొండ ప్రాజెక్ట్ సాకారమన్నారు. కానీ ప్రభుత్వాలు దీనిపై నిర్లక్షం వహిస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అందరూ ఏకాభిప్రాయం పై కొన్ని తీర్మానాలు చేసుకున్నారు. దీనిపై ఉద్యమ కార్యాచరణ ఏర్పాటు చేకొనున్నట్లు తెలిపారు. త్వరలో చలో వెలిగొండ ప్రాజెక్టు పేరుతో ముందుకు వెళతామని నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, సోమయ్య, షేక్ సైదా తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

తారకరత్న త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. ఇందుకోసం పార్టీ శ్రేణులు ఆలయాల్లో పూజలు కూడా చేస్తున్నారు. అందరి పూజలు ఫలిస్తాయి.ఆయన ఆరోగ్యంతో తిరిగి వస్తారు. - పల్లె రఘునాథరెడ్డి





**తారక్ రత్న త్వరగా కోలుకోవాలి**

ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని, శ్రీ నందమూరి తారక రత్న త్వరగా కోలుకోవాలని కోరుతూ ఈ రోజు కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర పార్టీ కార్యదర్శి నంద్యాల నాగేంద్ర గారితో కలిసి కల్యాణదుర్గంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా స్థానిక ఆర్యవైశ్య ప్రముఖులు మాజి కె.ఎల్.ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం మండల ఉపాధ్యక్షులు ఎ.పి.రాజ్ కుమార్, ఎన్.సి.కె.చెన్న కేశవులు, మురళి, జిల్లా కార్యదర్శి ఎ.ఆర్.భగవంతప్ప, సీనియర్ నాయకులు జి.గోవింద రాజులు, జి.ఆర్.బాలాజి, కె.మంజునాథ్, కె.కిశోర్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించుకోవడం జరిగింది. సోమిశెట్టి వెంకటేశ్వర్లు తనను కలిసి వివరించిన సమస్యలు విని వారికి ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇవ్వడమైనది.



**గ్రిద్దలూరు గ్రామ పంచాయతీతో ఇదేం ఖర్మ**

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరసా వెంకట రత్నం, తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీపతి బాబుతో కలిసి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సైదాపురం మండలంలోని గ్రిద్దలూరు గ్రామ పంచాయతీ నందు ఇంటి ఇంటికి తిరుగుతూ ఇదేం ఖర్మ కార్యక్రమంపై ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలోని మండల పార్టీ అధ్యక్షులు,పార్లమెంట్, అనుబంధ కమిటీ సభ్యులు నియోజకవర్గ అనుబంధ కమిటీ, మండల కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్‌చార్జలు, అన్ని గ్రామముల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రిద్దలూరు గ్రామ పార్టీ నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మూస్ పేట పంచాయతీ మూస్ పేట గ్రామపంచాయతీ ఉప్పలదిబియ గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి ఖాతా రమేష్ రెడ్డి, డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామిరెడ్డి సర్వోత్తమరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మాగాంధీ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం: భూమా



జాతిపిత మహాత్మా గాంధి పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని నంద్యాల మాజీ శాసనసభ్యుడు టిడిపి ఇంఛార్జి భూమా బ్రహ్మనందరెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 75 వర్ధంతి సందర్భంగా పట్టణంలోని భూమా నివాస గృహంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమా ఆదేర్యంలో తెలుగు దేశం శ్రేణులు మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం భూమా మాట్లాడుతూ స్వతంత్రం కోసం పోరాడి దుర్మార్గుల తుపాకీ గుళ్ళకు గాంధీ బలైన ఈరోజు అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని వారి త్యాగాలను నేటి తరం విస్మరించరాదన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపితకు ఘన నివాళి



వేంపల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు మన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామ మునిరెడ్డి మండల మైనార్టీ అధ్యక్షుడు తెలంగాణ వలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య పట్టణ అధ్యక్షుడు ఆర్ వి రమేష్ మండల కమిటీ సభ్యులు షేక్ మొహమ్మద్ పసుపులేటి వీరభద్ర పూల బక్షు డక్కా రమేష్ ఈశ్వరయ్య షేక్ బాబావల్లి నాగ శేఖర్ యుగంధర్ కొండారెడ్డి మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయంలో గాంధీకి నివాళి



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ అసెంబ్లీ ఇన్‌ఛార్జి శ్రీ బి కే పార్థసారథి తరపున ఆయన అల్లుడు శశిభూషన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దయ్య, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు, జిల్లా ఆఫీసు సెక్రటరీ సాయి ప్రసాద్, మండల తెలుగు రైతు అధ్యక్షులు పోతిరెడ్డి, అసెంబ్లీ రైతు కార్యనిర్వాహక కార్యదర్శి నాగప్ప, మాజీ ఎంపిటిసి నాగేంద్ర, దోని లక్ష్మీనారాయణ, వెంకటేష్, రవి, శివ, ఆది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ పోరాటంతోనే స్వాతంత్ర్య సిద్ధి



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జమ్మలమడుగు పాత బస్టాండ్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి గారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి గారు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో అఖండ భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని ప్రసాదించిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.





తారక రత్న ఆరోగ్యం బాగుండి త్వరగా కోలుకోవాలని కొట్నూర్ నందు శివాలయం వస్నమ్మ ఆలయంలో టీడీపీ నాయకులు పూజలు చేశారు. మహామృత్యుంజయ స్తోత్రం పాటించి 101 టెంకాయలు కొట్టి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంజికా లక్ష్మీ నారాయణ రాష్ట్ర కార్యదర్శి కొల్లకుంట అంజినప్ప పట్టణాధ్యక్షులు, డి ఈ రమేష్ కుమార్ వార్డు ఇంచార్జ్ చంద్రశేఖర్ స్థానిక నాయకులు కొట్నూర్, నాగభూషణం అశ్వర్థ క్రిష్టప్ప, కురుబ రామకృష్ణ రామంజి నారాయణప్ప బ్యాంక్ రామంజి శీనప్ప ఐటీడీపీ సభ్యులు అనిల్ అశోక్ లక్ష్మణ్ అభి గని తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



మన ప్రభుత్వం వచ్చాక రైతుల సమస్యలు అన్నీ పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చాను. నాగలి బహుమతిగా ఇచ్చి నన్ను గౌరవించిన రైతులకు కృతజ్ఞతలు.
- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

# సెల్ఫీ విత్ లోకేశ్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర నాలుగవ రోజుకు చేరుకుంది. నేడు ఆయన చెల్దిగానిపల్లి నుంచి పాదయాత్రను ప్రారంభించనున్నారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు ఆయన 'సెల్ఫీ విత్ లోకేష్' కార్యక్రమంలో పాల్గొన్నారు. తనను కలవడానికి వచ్చిన ప్రజలు, అభిమానులు, కార్యకర్తల్ని కలిసి సెల్ఫీలు దిగుతున్నారు. యువనేత ఆప్యాయంగా పలకరించి సెల్ఫీ ఇవ్వడంతో ప్రజలు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక నారా లోకేష్ తన పాదయాత్రలో భాగంగా జగన్ ప్రభుత్వాన్ని ఏకి పారేస్తున్నారు. 'యువగళం' పాదయాత్రలో భాగంగా మూడోరోజు ఆదివారం శాంతిపురం, రామకుప్పం మండలాల్లో నారా లోకేష్ పర్యటించారు. శాంతిపురంలో మహిళలతో, ఆ మండలంలోని గుండిశెట్టిపల్లిలో పాడిరైతులతో, చెల్దిగానిపల్లెలో సెరికల్చర్, హార్టికల్చర్ రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేష్



మాట్లాడుతూ.. "మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లడగడానికి వస్తానని చెప్పి.. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతావు జగన్? రైతులకు అందించే సబ్సిడీలన్నీ ఎత్తేశారు. ఆక్వా రైతులకు ఇచ్చినట్లే.. పౌల్ట్రీ రైతులకు కూడా తక్కువ రేటుకే విద్యుత్ ఇవ్వాలి. దీనిపై త్వరలోనే విధానపరమైన నిర్ణయం తీసుకుంటాం. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి సీఎం జగన్ రైతుల మెడకు ఉరితాడు వేస్తున్నాడు. మోటర్లకు మీటర్లు బిగిస్తే పీకిపారేయాలి. పన్నులు విపరీతంగా పెంచేసి అమ్మఒడి ఇస్తున్నారు" అని విమర్శించారు.

రకరకాల సాకులతో అమ్మఒడి డబ్బులు కట్ చేస్తున్నారని మహిళలు నారా లోకేష్ వద్ద వాపోయారు. విషం కంటే ప్రమాదకరమైన మద్యాన్ని జగన్ తయారు చేస్తున్నాడని లోకేశ్ మండిపడ్డారు.

'45ఏళ్లకే పెన్షన్ ఇస్తానని మోసం చేశాడు. టీడీపీ అధికారంలోకి వస్తే పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసరాల ధరలు తగ్గించడానికి ప్రణాళికలు తయారుచేస్తాం' అని హామీ ఇచ్చారు.

## టిడిపి కార్యాలయంలో ఘనంగా గాంధీ వర్ధంతి



శ్రీసత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం, పెనుకొండ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ అసెంబ్లీ ఇన్చార్జి బి కే పార్థసారథి తరపున ఆయన అల్లుడు శశిభూషన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దయ్య, జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు, జిల్లా ఆఫీసు సెక్రటరీ సాయి ప్రసాద్, మండల తెలుగు రైతు అధ్యక్షులు పోతిరెడ్డి, అసెంబ్లీ రైతు కార్యనిర్వాహక కార్యదర్శి నాగప్ప, మాజీ ఎంపిటిసి నాగేంద్ర, దోని లక్ష్మీనారాయణ, ఐటీడీపీ వెంకటేష్, రవి, శివ, ఆది తదితరులు పాల్గొన్నారు.

## డప్పుకు స్టెప్పులు వేసిన తెలుగు మహిళ



వికోట మండలంలో నేడు లోకేష్ పాదయాత్ర కొనసాగుతున్న నేపథ్యంలో టీడీపీ నేతలు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు మధ్య టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. డప్పు వాయిద్యాల నడుమ ఓ తెలుగు మహిళ స్టెప్పులు వేసింది. ప్రతి చోట లోకేష్ కు మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలుకుతున్నారు.

## తారకరత్న ఆరోగ్యం కోసం చెంగాళమ్మకు పూజలు



జనవరి 27న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో అస్వస్థత గురైన తారకరత్న ఆరోగ్యం మెరుగు పడాలని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ నాయుడు ఆధ్వర్యంలో సూళ్లూరుపేట నందమూరి అభిమానులు శ్రీ చెంగాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, కేశవ, చంద్రశేఖర్, సాంబశివరావు, హరి కృష్ణ, లోకేష్ నాయుడు, వెంకట్, బాల, నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పలమనేరు నియోజకవర్గంలో లోకేశ్‌కు ఘనస్వాగతం



యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేశ్ పలమనేరు నియోజకవర్గంలో ఘనస్వాగతం లభించింది. వికోట మండలంలో ఇటీవల అక్రమ కేసులలో ఇరుక్కుని జైలుకెళ్ళి వచ్చిన సుబ్బు, సుకన్య దంపతులు లోకేష్‌కు పాదాభివందనం చేశారు. లోకేష్ పాదయాత్రలో పెద్దసంఖ్యలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేశ్‌కు భద్రత కల్పించిన కర్ణాటక పోలీసులు



వికోట మండలానికి సోమవారం నారా లోకేష్ చేరుకున్నారు. వికోట మండల పరిధిలో కర్ణాటక కావడంతో లోకేష్ పాదయాత్రకు కర్ణాటక పోలీసులు భద్రత కల్పించారు. సుమారు 3 కిలోమీటర్ల మేర కర్ణాటక పోలీసులు లోకేష్ పాదయాత్రకు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# యువగళంతో వైసిపి నేతల్లో వణుకు

గొల్లపల్లి సూర్యారావు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తోన్న యువగళం పాదయాత్రతో వైసిపి ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టి ఏమీ చేయలేక, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడుపై తప్పుడు కేసు పెట్టారని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు తీవ్రంగా విమర్శించారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి వైసీపీ ప్రభుత్వానికి, సీఎం జగన్‌కు ముచ్చెమటలు పడుతున్నాయన్నారు. పాదయాత్ర ద్వారా లోకేశ్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సమ స్యలు తెలుసుకుని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిం చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య బద్ధమైన, నిజాయితీ పరిపాలనను అందించి ప్రజల జీవితాల్లో వెలు గులు నింపుతామన్నారు. వైసీపీ ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులకు, తాటాకు చప్పుళ్లకు టీడీపీ భయపడే ప్రశక్తే లేద న్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ చేసే ఎటువంటి దుర్మారా లనైనా టీడీపీ ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉం దన్నారు. అచ్చెన్నాయుడుపై పెట్టిన కేసులను తక్షణమే వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. రాష్ట్రంలో సీఎం జగన్ రాక్షస పాలనతో ప్రజల జీవితాలు అస్తవ్యస్తంగా మారాయన్నారు. కార్యక్ర మంలో ఎంపీపీ కేతా శ్రీను, కసుకుర్తి త్రినాథస్వామి, మెరుగుమువ్వల సత్యవరప్రసాద్, ముప్పర్తి నాని, చాగంటి స్వామి, గుద్దటి చిట్టబ్బాయి, కడలి ఏడుకొండలు, కామా రవి, కృష్ణ, చెల్లుబోయిన నరసింహ స్వామి, జోగి వెంకటే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

## ఆ సంవత్సరం ఈ రోజు

1963 

నెమలిని జాతీయ పక్షి గా ఆమోదించిన రోజు. నెమలి మనకు భారత ఉప ఖండంలో తరుచుగా కనిపిస్తుంది. శ్రీలంక కూడా ఎంచుకుంది.

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



| | |
|---|---|
| జననం | :20 ఏప్రిల్ 1950 |
| విద్యాభ్యాసం | :ఎం.ఏ. (ఆర్థికశాస్త్రం) |
| ఎం.ఎల్.ఏ | :1978, చంద్రగిరి |
| మంత్రి | :1980, సాంకేతిక విద్య సినిమాటోగ్రఫీ శాఖలు |
| వివాహం | :10 సెప్టెంబర్ 1981 |
| పార్టీ అధ్యక్షులు | :30 ఆగస్టు 1995 |
| ముఖ్యమంత్రి | :1 సెప్టెంబర్, 1995 |

టి.డి. జనార్థన్

మంగళవారం, 31 జనవరి 2023

## 100 (1923 – 2023) పుట్టినరోజు



### అనితరసాధ్యుడు

ఇందిరాగాంధీ మరణానంతరం జరిగిన 1984 ఎన్నికలో దేశం మొత్తం కాంగ్రెస్ పవనాలు వీచినా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అన్నగారి సారథ్యంలో తెలుగుదేశం పార్టీ 35 లోక్‌సభ స్థానాలు కైవశం చేసుకొని పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్ష పాత్ర నిర్వహించింది. ఒక ప్రాంతీయ పార్టీ పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్ష పాత్ర నిర్వహించడం చరిత్రలో ఇప్పటి వరకు ఇతరులకి సాధ్యంకాని అపూర్వ విజయం అది ఒక్క అన్నగారికే సాధ్యం.

– టి.డి.జనార్థన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## సిఎం రూటులోనే అధికారులు

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతున్న విషయం తెలిసిందే . ఈ అరాచకానికి మూలబిందువైన సీఎం జగన్ శాడిస్ట్ అధికారులకు రోల్ మోడల్ గా మారారు. పాలకుల ఆదేశాలు అమలు బాధ్యత అధికారుల పైన ఉన్న మాట వాస్తవమే. అయితే దాని కోసం కొంతమంది ఎంచుకుంటున్న మార్గం శాడి జాన్ని తలపిస్తోన్నది. ఇందులో ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ల గురించి చెప్పుకోవాలి. పాలకులే అలా ఉన్నప్పుడు తాము చేస్తే మాత్రం తప్పా? అన్న అహంకార భావన వారిలో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల నుంచి పన్నులు, రుసుముల వసూళ్లకు నగరపాలక, పట్టణాల మున్సిపల్ కమిషనర్లు చట్ట వ్యతిరేక చర్యలకు దిగుతున్నారు. చెత్తపన్ను చెల్లించటం లేదని దుకాణాల ముందు చెత్త వేయించడం ,ఆస్తి పన్ను వసూళ్లకు కుళాయి కనెక్షన్లు కట్ చేయడం, పన్ను చెల్లించకుంటే ప్రభుత్వ భవనాలు నిర్మిస్తామని ఖాళీ స్థలాల్లో బోర్డులు పెట్టడం ద్వారా ప్రజలను భయభ్రాంతులను చేయడం విచారకరం. పాలకులకు కావాల్సింది కూడా ఇదే కాబట్టి కిమ్మనడం లేదు. ఇంకా రెచ్చిపోయి వారి మెప్పు పొందాలన్నా తాపత్రయం కమిషనర్లలో పెచ్చు మీరింది. రోడ్లపై గోతులు పూడ్చని, పాడైపోయిన కల్వర్టులకు మరమ్మత్తులు చేయని, కనీసం దోమల నివారణకు ఫాగింగ్ కూడా మర్చిపోయిన కమిషనర్లు పన్నుల వసూళ్ల పేరిట వేధింపులకు దిగడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు స్థలాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తామని ఖాళీ స్థలాల్లో బోర్డులు అధికారం కమిషనర్లకు లేదన్న విషయం వారు తెలుసుకుంటే మంచిది. పన్నులు వసూలు చేసే విషయంలో పట్టణ, నగరపాలక సంస్థల సంస్థలు ఎలా వ్యవహరించాలో పురపాలక చట్టం జి 1955లో స్పష్టంగా ఉంది. ఆ చట్టానికి 2013లో వివిధ సవరణలు చేసి 238, 278 సెక్షన్లను కమిషనర్లు అధ్యయనం చేస్తే మంచిది లేదా కోర్టులు చేత మొట్టికాయలు వేయించుకోవాల్సి వస్తుంది.

## అన్నీ ఉత్త కబుర్లే

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పాలకుల ఉపన్యాసాలు ఊకదంపుడేనని స్వయంగా ప్రభుత్వ సంస్థ అయిన విజిలెన్స్ డిపార్ట్మెంట్ జగనన్న విద్యార్థి కానుక డొల్లతనం తనిఖీల్లో వెలుగు చూసింది. ఎంతో పగడ్బందీగా.నాణ్యమైన వాటిని అందిస్తున్నామని ఇప్పటివరకు ఇప్పటివరకు పాలకులు చెప్తున్న మాటలు అబద్ధమని తేలిపోయింది. మూడు యూనిఫారంల కోసమని వస్త్రం ఇస్తే అది రెండిటికే సరిపోతుందట. చిరిగిపోయిన బ్యాగుల వెనక్కిస్తే కొత్తవి ఇవ్వటం లేదు. సరిపడా సైజులలో బూట్లను అందించడం లేదు. అవి బడుల్లోనే మూలుగుతున్నాయి.

## స్టాక్ మార్కెట్లో హిండెన్ బర్గ్ ప్రకంపనలు




చెరుకూరి కుటుంబరావు

అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడుల పరిశోధన సంస్థ హిండెన్ బర్గ్ రీసెర్చ్ నివేదిక సంస్థ అదానీ గ్రూపు పై వెల్లడించిన నివేదిక స్టాక్ మార్కెట్లో ప్రకంపనలు సృష్టించింది. దీన్ని ప్రభావంతో విదేశీ మదుపరులు చైనా వంటి దేశాలకు తరలిపోకుండా స్వదేశీ మార్కెట్ అట్టిపెట్టుకొని ఉండటానికి సానుకూల వాతావరణం ఏర్పడింది. ఈ నివేదిక కేంద్ర బడ్జెట్ పైన, బడా కార్పొరేట్ల కంపెనీల పలితాల పైన ప్రభావం చూపించే అవకాశం ఉంది. అదానీ గ్రూపు సంస్థ తమ షేర్లల్లో పాల్పడుతోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందని హిండెన్ సంస్థ తెలిపింది. దీనితో అదా నీ గ్రూప్ షేర్ల విలువ కుప్పకూలింది. సోమవారం స్టాక్ మార్కెట్లు మిశ్రమ ఫలితాలతో ముగిశాయి. అయితే అదానీ గ్రూపు షేర్ల పతనం మాత్రం కొనసాగుతూనే ఉంది.ఈ నివేదిక కారణంగా గత ఏడాది డిసెంబర్ 23వ తేదీతో ముగిసిన వారంతో పోల్చుకుంటే ఎక్కువ నష్టాలతోనే ముగిసింది. అంతేకాకుండా సెన్సెక్స్ ఫలితాలు 290.87 పాయింట్లు లేదా 2.12 శాతంతో 59, 330.9వద్ద ముగిశాయి. నిఫ్టీ 423. 3 పాయింట్లు లేదా 2.34 శాతం దిగజారి 17,604.35 పాయింట్లు వద్ద ముగిసింది. గత వారంలో విదేశీ మదు పరులు రూ.9,300వేల కోట్ల రూపాయల పెట్టుబడులను విక్రయించారు. 20020 జూన్ నుంచి మొన్నటి శనివారం వరకు విదేశీ మదుపుదారులు 29 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు ఉపసంహరించుకున్నట్లయింది. బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి స్మాల్ క్యాప్ సూచీలు 3.5 శాతానికి, మిడ్ క్యాప్ సూచీలు 2.6 శాతం దిగజారాయి. దీనికి భిన్నంగా ఈ వారంలో స్వదేశీ మదుపరులు రూ.7వేల కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశాయి. దీనితో నెల రోజుల్లోపు స్వదేశీ మధుపరులు రూ.23,400 కోట్ల విలువైన షేర్లు కొనుగోలు చేసినట్టు అయింది. సోమవారం నాటి పరిస్థితిని పరిశీలించినట్లయితే అదానీ గ్రూప్ షేర్లలో అధిక భాగం నష్టాలలోనే ట్రేడ్ అయ్యాయి. దాని టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లు కుప్పకూలాయి. ఒక్క అదానీ ఎంటర్ప్రైజెస్ షేర్ మాత్రం లాభాలు దక్కించుకున్నది. ట్రేడింగ్ ఆరభమైన కాసేపటికే అదానీ గ్రూపు కంపెనీ షేర్లు పతనం కావడం ప్రారంభమైంది. ఇదిలా ఉండగా హిండేన్ బర్గ్ నివేదికన ఖండిస్తూ అదానీ గ్రూప్ సుదీర్ఘ స్పందన తెలియజేసింది. ఈ స్పందనకు తాజాగా హిందేన్ బర్గ్ ఘాటైన బదులు.ఇచ్చింది. అదానీ గ్రూప్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. జాతీయవాదం పేరు చెప్పి మోసాన్ని అస్పష్టంగా ఉంచలేమని దుయ్యబట్టింది.

WATCH LISTEN

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



లోకేశ్ పాదయాత్రతో వైసిపి పీఠాలు కదులుతున్నాయి. యాత్ర తరువాత ఒక్క వైసిపి ఎమ్మెల్యే కూడా గెలవరు. సి-ఓటర్ సర్వేలో వైసిపి గ్రాఫ్ 39 శాతానికి పడిపోయింది.

-ప్రతిపాటి పుల్లారావు, మాజీ మంత్రి

# ఒంటరిగా ఉండడానికి.. వెలివేయడానికి తేడా ఉంది: అచ్చెన్న

వెనకటికి ఎవడో తల్లిదండ్రుల్ని చంపేసి, జడ్జి ముందు నాకెవరూ లేరు. నాపై జాలి చూపించండి అని దేబురించినట్లుంది జగన్ రెడ్డి ఈ రోజు ప్రసంగం. తల్లిని, చెల్లిని ఇంటి నుండి గెంటేసి, నేను సింహాన్ని, సింగిల్‌గా ఉంటానని చెప్పుకోవడం హాస్యాస్పదమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చేసిన పాపాలు పాల్పడిన దారుణాలు వేసిన భారాలు భరించలేక అందరూ నిన్ను దూరం పెడితే సింగిల్ గా మిగిలావు. ఆ ఒంటరితనం నుండి వచ్చిన ఫ్రస్టేషన్ తో నేను సింహాన్ని, సింగిల్ గా వస్తున్నా అంటూ సినిమా డైలాగులు వాగుతున్నావ్. ఒంటరిగా వస్తానని చెప్పు



కుంటున్న జగన్ రెడ్డి.. వెళ్లి నీ కబుర్లు నీ వాలంటీర్లకు చెప్పుకుని ఒంటరి పురుష పెన్షన్ కు అప్లై చేసుకో. అంతేగానీ ఇలాంటి దిక్కుమాలిన డైలాగులు విని నిన్ను నమ్మేందుకు ప్రజలు ఎవరూ సిద్ధంగా లేరని తెలుసుకో. ప్రతిపక్షంలో ఉండగా నీవిచ్చిన హామీలు, చేసిన ప్రసంగాలు చూసి ప్రజలు నిజమేనని నమ్మి ఓట్లేసి గెలిపించారు.

నీ చెత్త పాలన, చేవజచ్చిన ప్రసంగాలు చూసి సభలకు రావడానికే ప్రజలు భయపడు తున్నారు. పోలీసులు, అధికారులు లేకపోతే సభల్లో ఉండేది ఒక్కడివే. ఆ నిజం తెలిసి కూడా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా వు. నీవు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదు. నీ పిచ్చిపై ప్రజలకు క్లారిటీ వచ్చేసి నిన్ను ఒంటరిని చేశారు. నీ పార్టీ నుండి కూడా నేతలంతా బయటికెళ్లి నిన్ను ఒంటరిని చేసేందుకు సిద్ధమయ్యారు. ఇకనైనా ఈ తిక్క డైలాగులు మాని ముఖ్యమంత్రిగా ఉన్నందుకు ప్రజలకు ఏం చేశావో గుర్తు చేసుకో.

## విద్యారంగం ఉనికి కోల్పోతోంది : మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ



జగన్ నాయకత్వాన విద్యారంగం ఉనికిని కోల్పోయే స్థితికి వచ్చింది. జగన్ నాయక త్వాన విద్యారంగం క్రమేపి తన ఉనికిని పూర్తిగా కోల్పోయే స్థితికి వచ్చింది. అందుకుగాను తిలాపాపం తలా పిడికెడు అన్న చందాన ప్రభుత్వ పెద్దలు, అధికా రులు తమ తమ వంతు పాత్ర పోషిస్తు న్నారు. అధికారంలో ఉన్న వైసీపీనే దీనికికారణం. ప్రభుత్వానికి విద్యా విధానం పట్ల అవగాహన లేదు. అస్తవ్యస్తంగ విద్యా రంగాన్ని తయారు చేశారు. రాష్ట్రంలో విద్యా రంగాన్ని అన్ని రంగాలుగా భ్రష్టు పట్టించారు. తెలుగు మీడియం వద్దు. ఇంగ్లీష్ మీడియం కావాలి అని117 జివో తీసుకు రావడం బాధాకరం. కరోనా సమయంలో ప్రభుత్వం అనుసరించిన తీరువల్ల అనేకమంది నష్టపోయారు. ప్రభుత్వం విద్యా పథకాలను అమలు పరుస్తున్న వైనం దయనీయం. విద్యారంగం దేశంలోనే అత్యంత అథమ స్థాయికి పడిపోయింది. కొత్తగా వచ్చిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ప్రవీణ్ ప్రకాశ్ చర్యలు టీచర్లను అవమానపరచే విధంగా ఉన్నాయి. ఉపాధ్యాయుల స్థానం చాలాగొప్పదని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ప్రవీణ్ ప్రకాశ్ గ్రహించాలి. ప్రవీణ్ ప్రకాశ్ కూడా ఒక టీచర్ ద్వారానే ఈ స్థాయికి ఎదిగినట్లు తెలుసుకోవాలి. ప్రవీణ్ ప్రకాశ్ స్కూళ్లను విజిట్ చేయడంలో అర్థం ఏమిటి? విజిట్ చేయాల్సిన అవసరమేమొచ్చింది? విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి అంటే సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్. ముఖ్యమంత్రి తరవాత ప్రిన్సిపల్ సెక్రటరినే ముఖ్యమంత్రి, అంతటి వ్యక్తి సూపర్ వైజింగ్ పేరిట స్కూళ్లకు వెళ్లడమేంటి? ఒక ప్రిన్సిపల్ సెక్రటరి ఈ విధంగా స్కూళ్లకు వెళ్లి టీచర్లను వేధించడం అసమంజసం. ప్రైమరీ స్కూల్స్ కి సూపర్ వైజింగ్ చేయడానికి ఒక నెట్ వర్క్ ఉంది. ఎంఈఓ, డిప్యూటీ డీఈఓ లు ఉన్నారు. హైస్కూల్స్ కి మూడు జిల్లాలకు కలిపి ఒక ఆర్జేడీ ఉంటాడు. డీఈవో ఉన్నాడు. వీరు విజిట్ చేస్తుంటారన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ చేస్తున్న ఫాసిస్ట్ ప్రభుత్వం : వర్ల రామయ్య

వైసీపీప్రభుత్వం ప్రతిపక్షాల ఫోన్లు ట్యాప్ చేస్తోంది. ప్రతిపక్షనేత, టీడీపీ అధినేత చంద్రబాబు మొదలు, అన్నిపార్టీల ముఖ్యనేతల ఫోన్లు ట్యాపింగ్ లో పెట్టిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతల సంభాషణలు వినే అధికారం మీకు ఎవరిచ్చారు? ఏ అధికారంతో ఇలాంటి పను లు చేస్తున్నారు. జగన్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని మేం మూడేళ్లుగా గగ్గోలుపెడుతున్నా, పాలకుల్లో స్పందనలేదు. ఫోన్ ట్యాపింగ్ చేస్తున్న ఈ ప్రభుత్వం మురికిప్రభుత్వం, ఫాసిస్ట్ ప్రభుత్వం. సజ్జల రామ కృష్ణారెడ్డి, ముఖ్యమంత్రి, ఇంటిలి జెన్స్ చీఫ్ సీతారామాంజ నేయులు దీనిపై సమాధానం చెప్పాలి. ప్రతిఒక్కరి ఇంట్లో ఏం జరుగుతుందో చూడాలన్న కుతూహలం సజ్జలకు ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూకూడా ఫోన్లు ట్యాప్ చేయలేదు. పెగాసస్ వ్యవహారంపై ఈ ప్రభుత్వం కొండ ను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయింది. ఫోన్లు మాట్లాడుకునే అవకాశం లేకుం డా. ప్రతిపక్షనేతల ఫోన్లు ఎందుకు ట్యాప్ చేస్తున్నారో సమాధానం చెప్పాలి? ఫోన్ ట్యాపింగ్ పై సొంతపార్టీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు నైతికబాధ్యత వహిస్తూ, ఏమాత్రం నైతికవిలువలున్నా ముఖ్యమంత్రి తక్షణమే తనపదవికి రాజీనామా చేయాలి. ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని తాము అనడంలేదు. సాక్షాత్తూ వైసీపీఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డే, తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారని కన్నీళ్లు పెట్టుకున్నాడు. "నా ఫోన్ 8 నెలల నుంచి ట్యాప్ చేస్తున్నారు. అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షాలపై నిఘా పెట్టేందుకు ఇలాంటివి చేస్తారుకానీ, వైసీపీ ఎమ్మెల్యే అయిన నాపై నిఘాపెట్టడం ఏమి టి. ఇప్పటికే 11 సిమ్ లు మార్చాను", అని శ్రీధర్ రెడ్డి వాపోయాడు. శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలపై ప్రభుత్వం సిగ్గుపడాలి. ఇదేమీ ఆషామాషీ విషయం కాదు. శ్రీధర్ రెడ్డి



వ్యాఖ్యలకు నైతిక బాధ్యతవహిస్తూ, ఏమాత్రం నైతిక విలువలు ఉన్నాకూడా ముఖ్యమంత్రి తక్షణమే తనపదవికి రాజీనామాచేయాలి.

అలానే ఫోన్ ట్యాపింగ్ జరు పుతున్న ఇంటిలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయుల్ని ప్రభుత్వం తక్షణమే సస్పెండ్ చేయాలని, ఈ వ్యవహారంలో కీలకసూత్రధారి అయిన సజ్జల రామకృష్ణారెడ్డి తక్షణమే సలహాదారు పదవినుంచి దిగిపోవాలని టీడీపీ డిమాండ్ చేస్తోంది. ఇంటిలిజెన్స్ చీఫ్ కి ఫోన్ ట్యాపింగే పెద్ద పని అయిపోయింది.

# చంద్రబాబుతో పోటీయా? : కొల్లు రవీంద్ర



ఎవరు ముసలాయనో ప్రజలకు బాగా తెలుసు జగన్ రెడ్డి. చేతగాని, చేవలేని, పనికిమాలిన వాడివి నువ్వేనని జనానికి తెలుసు. సాయంత్రం 5గంటలు దాటితే బయటకు రాని నువ్వు ముసలోడివా.. అర్ధరాత్రి 2 గంటలకు కూడా జనంలో ఉండే చంద్రబాబు ముసలోడా? వరదల్లో మోకాళ్లోతు బురదలో జనంతో కలిసి తిరిగిన చంద్ర బాబు ముసలా యనా? హెలికాప్టర్లో చక్కర్లు కొట్టి, ఇంట్లో తొంగునే నువ్వా? 70ఏళ్లు పైబడినా నిత్యం జనంలో ఉండే టీడీపీ అధినేత ముసలోడా? 40ఏళ్లకే జనంలోకి రావడానికి భయపడి, నక్కినక్కి తిరిగే నువ్వా జగన్ రెడ్డి. తాడేపల్లి ప్యాలెస్ వదిలి బయటకురాని జగన్ రెడ్డి, చంద్రబాబుని, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, ఏబీఎన్ సంస్థ లని సిగ్గులేకుండా విమర్శిస్తున్నాడు. నువ్వు అంత గొప్పనాయకుడివే అయితే, మీడియాసంస్థల్ని, ప్రజల్ని చూసి ఎందుకు జంకుతున్నావు జగన్ రెడ్డి? మీడియా స్వేచ్ఛను హరించడానికి, ప్రజల వ్యక్తిగతస్వేచ్ఛని కాలరాయడానికి చీకటి జీవోలు ఎందుకు తీసుకొచ్చావు? నీ అరాచకాలు, దోపిడీ, దుర్మార్గపు పాలనతో ప్రజలు సర్వనాశనమయ్యారు, రాష్ట్రం నామరూపాలు లేకుండా పోయింది. అయినా సిగ్గు లేకుండా చంద్రబాబుని, మీడియా సంస్థల్ని ఆడిపోసుకుంటున్నావు. ప్రజల సొమ్ము ని సాక్షిమీడియాలో పనిచేసేవారికి జీతాలగా ఇస్తూ, అవినీతిపత్రికలో నీతిమాలిన వార్తలు రాయిస్తున్నావు. వివేకా హత్యకేసులో తనబాగోతం బయటపడకూడదనే మూడురోజులు పడిగాపులు పడిమరీ సింహం సింగిల్ గా ఢిల్లీ వెళ్లింది. జగన్ సింగిల్ గా ఢిల్లీ వెళ్లేది కేసులు మాఫీ చేసుకోవడానికే. వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో సీబీఐ అవినాశ్ రెడ్డికి నోటీస్ ఇవ్వగానే జగన్ రెడ్డి ఢిల్లీ అపాయింట్ మెంట్ కోసం పడిగాపులు పడ్డాడు. అవినాశ్ రెడ్డి మీ తల్లి విజయమ్మను ఎందుకు కలిశాడు జగన్ రెడ్డి? వివేకా హత్యకేసులో అందరూ సూత్రధారులు, పాత్రధారులు కాబట్టే, హత్యకేసు విచారణలో ఒకేమాట చెప్పాలని ముందే అనుకుంటున్నారా? తన అవినీతితో రాష్ట్రాన్ని ప్రపంచ పటం లో లేకుండా చేసిన జగన్ రెడ్డి, 11.43శాతం జీఎస్ డీపీ అని దొంగమాటలు చెబుతున్నాడన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

తారకరత్నకు ఎక్మో చికిత్స జరుగుతుందన్నది తప్పుడు ప్రచారమే. తారతరత్న శరీర అవయవాలన్నీ బాగా పని చేస్తున్నాయి. న్యూరో రికవరీకి కొంత సమయం పడుతుంది. త్వరలోనే మామూలు మనిషిగా బయటకు వస్తారు. - నందమూరి రామకృష్ణ



# భారత్ గ్లోబల్ పవర్ హౌస్ దక్షిణ కొరియా ప్రశంస



చండీగఢ్: భారతదేశం కాదనలేని విధంగా గ్లోబల్ పవర్‌హౌస్ అని, జి 20 భారత అధ్యక్ష పదవి దాని సామర్థ్యాన్ని వెలికితీస్తుందని దక్షిణ కొరియా ప్రశంసల వర్షం కురిపించింది. జి 20 సభ్యుల నుంచి అంతర్దృష్టులు, ఫీడ్‌బ్యాక్‌లపై శ్రద్ధ చూపుతుందని, అంతర్జాతీయ సమాజానికి ఇదెంతో దోహదపడుతుందని దక్షిణ కొరియా సోమవారం అభినందించింది. ఇక్కడ రెండు రోజుల జి 20 ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ ఆర్కిటెక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశం ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న దక్షిణ కొరియా ప్రతినిధి భారత్ అనుసరిస్తున్న విధానాలను కొనియాడారు. ఈ సమావేశంలో చర్చలు అంతర్జాతీయ ఫైనాన్షియల్ ఆర్కిటెక్చర్ వర్కింగ్ గ్రూప్‌కు కో-ఛైర్‌లుగా ఉన్న ఫ్రాన్స్, దక్షిణ కొరియాతో పాటు ఆర్థిక మంత్రిత్వ శాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తాయి. "భారతదేశం ఒక ప్రపంచ శక్తి కేంద్రంగా ఉంది. ఆర్థిక ప్రమాణాలు, జనాభా ద్వారా రుజువు చేయడమే కాకుండా, ప్రసిద్ధ సినిమాలు, వంటకాలు, చరిత్ర, ప్రఖ్యాత వ్యక్తులతో కూడిన మృదువైన శక్తి కూడా" అని దక్షిణ కొరియా ప్రతినిధి బైంగ్సిక్ జంగ్ ప్రారంభోత్సవంలో చెప్పారు. ఈ ఏడాది జి 20 అధ్యక్ష పదవి విజయంపై ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "భారత అధ్యక్ష పదవి తన సామర్థ్యాన్ని, మనోజ్ఞతను వెలికితీయగలదని ఖచ్చితంగా అనుకుంటున్నా"మని ఆయన అన్నారు. సోమవారం ప్రారంభమైన జి 20 ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ ఆర్కిటెక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావే శంగ్లోబల్ ఫైనాన్షియలో గ్లోబల్ ఆర్కిటెక్చర్ స్థిరత్వం, సమన్వయాన్ని పెంపొందించే మార్గాలు, 21వ శతాబ్దపు ప్రపంచ సవాళ్లను పరిష్కరి ంచడానికి ఎలా సరిపోతుందో చర్చిస్తారు.

## జెయింట్ వీల్‌లో ఇరుక్కుపోయి తీవ్ర గాయాలు

మాండ్య (కర్ణాటక): కర్నాటకలోని మండ్యా జిల్లాలో జరిగిన జెయింట్ వీల్‌ను నడుపుతున్నప్పుడు బాలిక జుట్టు ఇరుక్కుపోయి నెత్తిమీద కొంత భాగం విరిగిపోవడంతో తీవ్ర గాయాల పాలైనట్లు పోలీసులు సోమవారం తెలిపారు. బాధితురాలిని 16 ఏళ్ల శ్రీవిద్యగా గుర్తించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు శ్రీరంగపట్నం టౌన్ పోలీసులు మాండ్య జిల్లా హెూసబుదనూరుకు చెందిన జెయింట్ వీల్ యజమాని రమేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం జెయింట్‌వీల్‌పై ఆడుతుండగా బాలిక వెంట్రుకలు ఇరుక్కుపోయాయని, కొద్దిసేపటికే ఆమె నెత్తిపై పొర రాలిపోయిందని పోలీసులు తెలిపారు. తదుపరి చికిత్స నిమిత్తం ఆమెను మైసూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేపట్టారు.

## పోలాండ్ కేరళకు చెందిన యువకుడి హత్య

తిరువనంతపురం: కేరళలోని పాలక్కాడ్‌కు చెందిన వ్యక్తి పోలాండ్‌లో శవమై కనిపించిన కొద్ది రోజులకే, పోలాండ్‌లో పనిచేస్తున్న దక్షిణాది రాష్ట్రం త్రిసూర్ జిల్లాకు చెందిన మరో యువకుడు ఆదివారం కత్తితో పొడిచి చంపబడ్డాడు. ఒల్లూరు (త్రిస్సూర్) నివాసి సూరజ్ అనే 23 ఏళ్ల యువకుడిని గొడవ తరువాత జార్జియన్ల గుంపు కత్తితో పొడిచి చంపింది. అతను పోలాండ్‌లో గత ఐదు నెలలుగా ఓ ప్రైవేట్ సంస్థలో సూపర్‌వైజర్ గా పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ దాడిలో సూరజ్‌తోపాటు కేరళకు చెందిన నలుగురు యువకులు కూడా గాయపడ్డారు. సూరజ్ ఛాతీ, మెడ భాగంలో లోతుగా గాయాలయ్యాయి. అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించినా కాపాడలేకపోయారు. వార్సాలోని భారత రాయబార కార్యాలయం సూరజ్ మరణాన్ని ధ్రువీకరించిందని అతని కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక మీడియా కథనం ప్రకారం, సూరజ్ కొంతకాలం కేఎస్ఈబీలో కాంట్రాక్ట్ కార్మికుడు. అతను మొదట పోలాండ్‌లోని ఓడ నిర్వహణ కంపెనీలో సూపర్‌వైజర్‌గా ఉన్నాడు. అక్కడ కష్టపడి, పోలాండ్‌లోని త్రిసూర్ మరాతక్కరకు చెందిన వ్యక్తికి స్లూబిస్‌లోని మాంసం ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలో ఉద్యోగం వచ్చింది. ఫ్యాక్టరీలోని అపార్ట్‌మెంట్‌లో ఈ ఘటన జరిగింది. ఇటీవల, కేరళలోని పాలక్కాడ్‌కు చెందిన ఇబ్రహీం షెరీఫ్ అనే యువకుడు పోలాండ్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో శవమై కనిపించాడు. ప్రైవేట్ బ్యాంకులో ఐటీ ఇంజనీర్‌గా పని చేస్తున్న యువకుడి ఆచూకీ జనవరి 24 నుంచి లభించని నేపథ్యంలో అతడి మృతదేహం లభ్యమైంది.షెరీఫ్ ఇంటి యజమాని ఎమిల్ అతన్ని చంపాడని, అతన్ని అరెస్టు చేసినట్లు పోలిష్ పోలీసులు భారత రాయబార కార్యాలయానికి తెలియజేశారు.

## కాశ్మీరులో మంచుఖడ్గం రాకపోకలు బంద్



కశ్మీర్‌లో తాజాగా మంచు కురుస్తుంది. రోడ్డు, విమాన రాకపోకలు దెబ్బతిన్నాయి. దృశ్యమానత చాలా తక్కువగా ఉంది. రన్‌వేపై మంచు పేరుకుపోయింది

శ్రీనగర్: కశ్మీర్‌లో జనజీవనం 'చిల్లా-ఇ-కలన్' చివరి రోజున అంతరాయం కలిగించింది. సోమవారం ఈ ప్రాంతంలో అత్యంత కఠినమైన శీతాకాలం,తాజా హిమపాతం కారణంగా దేశంలోని మిగిలిన ప్రాంతాలతో లోయ సంబంధాలు తెగిపోయాయి. ఇది ఉపరితల, విమాన రాకపోకలను ప్రభావితం చేసిందని అధికారులు తెలిపారు. కశ్మీర్‌లోని మైదానాల్లో మోస్తరు నుంచి భారీ హిమపాతం నమోదైంది. అయితే ఎత్తైన ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ జలపాతాలు నమోదయ్యాయి. శ్రీనగర్‌లో ఏడు అంగుళాలు, గుల్‌మార్గ్‌లో ఒక అడుగు కంటే ఎక్కువ, పహల్‌గామ్‌లో తొమ్మిది అంగుళాలు, గురెజ్ 1.5 అడుగులు, కుప్వారా జిల్లాలోని మైదానాల్లో దాదాపు నాలుగు అంగుళాలు మంచు కురిసిందని అధికారులు తెలిపారు. అనంత్‌నాగ్ జిల్లాలోని ఖాజీగుండ్ వద్ద మంచు కురిసిన తర్వాత మూసుకుపోయిన జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ట్రక్కులు నిలబడి ఉన్నాయి. చాలా చోట్ల ఆదివారం అర్ధరాత్రి హిమపాతం ప్రారంభమై కొనసాగిందని వారు తెలిపారు. హిమపాతం సాధారణ జనజీవనాన్ని నిలిపివేసింది. దేశంలోని ఇతర ప్రాంతాలతో లోయ సంబంధాన్ని విచ్ఛిన్నం చేసిందని అధికారులు తెలిపారు.

## ఓబీసీ ప్యానెల్ పదవీకాలం మళ్లీ పొడిగింపు

న్యూఢిల్లీ : జస్టిస్ జి. రోహిణి నేతృత్వంలోని ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) ఉప-వర్గీకరణ కమిషన్‌కు రాష్ట్రపతి తన పదవీకాలాన్ని మరోసారి పొడిగించినట్లు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ గత గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. కమిషన్ పదవీకాలాన్ని పొడిగించడం ఇది 14వ సారి. 2017 అక్టోబర్‌లో ఏర్పడిన కమిషన్, %ూదీజ% ఓబీసీ గొడుగులోని దాదాపు 3,000 కులాలను ఉప-వర్గీకరించే పనిని పూర్తి చేయడానికి, వాటిలో 27 శాతం ఓబీసీ కోటాను సమానంగా విభజించాలని సిఫార్సు చేయడానికి 12 వారాల సమయం ఇచ్చారు.

## లాల్ చౌక్‌లో 'జెండా' ఆవిష్కరణ : రవిశంకర్‌ప్రసాద్

న్యూఢిల్లీ/ జమ్ము: ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్‌పై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ "అవసరం లేని అనవసరమైన" దాడిని బీజేపీ ఖండించింది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంశ్రీనగర్ లాల్ చౌక్ లో జాతీయ జెండాను ఆవిష్కరించడానికి అనుమతించే పరిస్థితులను సృష్టించిందని అంగీకరించాలని రాహుల్‌ను కోరింది. ఆర్టికల్ 370 రద్దుకు మోదీ నిర్ణయాత్మక నాయకత్వమే కారణమని, ఇప్పుడు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి లోయలో శాంతి నెలకొందని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ అన్నారు.

## కచ్‌లో భూకంపం

అహ్మదాబాద్: గుజరాత్‌లోని కచ్ జిల్లాలో సోమవారం ఉదయం 4.2 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్మోలాజికల్ రీసెర్చ్ (ఐఎస్ఆర్) తెలిపింది. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తినష్టం జరిగినట్లు సమాచారం లేదని జిల్లా అధికారులు తెలిపారు. జిల్లాలోని దుధై గ్రామానికి ఈశాన్యంగా 11 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉదయం 6.38 గంటలకు నమోదైందని గాంధీనగర్‌కు చెందిన ఐఎస్ఆర్ వెబ్‌సైట్‌లో తెలిపింది. జిల్లాలోని ఖవ్డా గ్రామానికి తూర్పు-ఆగ్నేయంగా 23 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉదయం 5.18 గంటలకు 3.2 తీవ్రతతో ప్రకంపనలు నమోదయ్యాయని తెలిపింది. అహ్మదాబాద్ నుంచి దాదాపు 400 కి.మీ దూరంలో ఉన్న కచ్ చాలా ఎక్కువ రిస్క్ సీస్మిక్ జోన్‌లో ఉంది. తక్కువ తీవ్రతతో భూకంపాలు తరచుగా సంభవిస్తాయి.

## మూడు బస్సులు ఢీ : 5గురు విద్యార్థులకు గాయాలు

న్యూఢిల్లీ: న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియం సమీపంలో సోమవారం మూడు బస్సులు ఒకదానికొకటి ఢీకొనడంతో కనీసం 5గురు పాఠశాల విద్యార్థులు గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులందరినీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్థానికులు స్పందించి బస్సుల కిటికీల్లో నుంచి కొంతమంది పిల్లలను బయటకు దింపారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి సమాచారం తెలియరాలేదు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# ప్రపంచం



రష్యా ప్రజలు తమ గౌరవాన్ని కాపాడుకునేందుకు, సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకునేందుకు దృఢంగా నిలబడ్డారు. మా పూర్తి మద్దతు పుతిన్ ప్రభుత్వానికే. ఉక్రెయిన్‌కు అబ్రామ్స్ ట్యాంకులను అందించాలన్న అమెరికా నిర్ణయం చాలా నీచమైంది. - కిమ్ యో జోంగ్

## రష్యాపై జపాన్ కఠిన ఆంక్షలు

### ఉక్రెయిన్‌పై దాడుల నేపథ్యం





టోక్యో: ఉక్రెయిన్‌లో తాజా క్షిపణి దాడుల నేపథ్యంలో రష్యాపై జపాన్ ఆంక్షలను కఠినతరం చేసింది. ఎగుమతి నిషేధ జాబితాలో వస్తువులను జోడించి, రష్యా అధికారులు, సంస్థల ఆస్తులను స్తంభింపజేసింది. రష్యా ఉక్రెయిన్‌లో క్షిపణి దాడులను ప్రారంభించిన తర్వాత గురువారం నాడు కనీసం 11 మంది మృతి చెందడంతో జర్మనీ, అమెరికా ఉక్రెయిన్ ఏదైనా కొత్త రష్యా దాడిని ఎదుర్కోవడానికి సహాయపడే ట్యాంకులను సరఫరా చేస్తామని హామీ ఇచ్చింది. "ఉక్రెయిన్ చుట్టూ ఉన్న పరిస్థితుల దృష్ట్యా శాంతి భద్రతల కోసం అంతర్జాతీయ ప్రయత్నాలకు తోడ్పడటానికి, జపాన్ ఇతర ప్రధాన దేశాలకు అనుగుణంగా ఎగుమతి నిషేధాలను అమలు చేస్తుంది" అని ఆర్థిక వాణిజ్య పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్త ఆంక్షల్లో జపాన్ తన సైనిక సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగించే వస్తువులను ఫిబ్రవరి 3 నుంచి రష్యాలోని 49 సంస్థలకు రవాణా చేయడాన్ని నిషేధిస్తుంది. వాటిలో నీటి ఫిరంగులు, గ్యాస్ అన్వేషణ పరికరాలు, సెమీకండక్టర్ పరికరాల నుంచి వ్యాక్సిన్‌లు, ఎక్స్-రే తనిఖీ పరికరాలు, పేలుడు పదార్థాలు, రోబోట్‌ల వరకు ఉత్పత్తులు ఉంటాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. రష్యాలోని ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీ ఇర్కుట్ కార్ప్, ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి తయారీ సంస్థ అవన్‌గార్డ్, డిప్యూటీ డిఫెన్స్ మినిస్టర్ మిఖాయిల్ మిజింట్సేవ్, న్యాయ మంత్రి కాన్స్టాంటిన్ చుయ్చెంకోతో పాటు 14 మంది మాస్కో అనుకూల వ్యక్తులు సహా రష్యాలోని మూడు సంస్థలు, 22 మంది వ్యక్తుల ఆస్తులను జపాన్ స్తంభింపజేస్తుంది.

## భారతీయులపై ప్రొ ఖలీస్థాన్‌వాదుల దాడి



ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లో జాతీయ జెండాను పట్టుకుని వెళ్తున్న భారతీయులపై ఖలిస్థానీ అనుకూల గ్రూపులు దాడి చేస్తున్నట్టు వీడియోలు బయటకు వచ్చాయి. మూడు దేవాలయాలను ధ్వంసం చేసి ఖలిస్థానీ అనుకూల గ్రూపులు భారత వ్యతిరేక నినాదాలతో దుమ్మెత్తి పోసిన కొద్దిరోజుల తర్వాత ఈ సంఘటన జరిగింది. త్రివర్ణ పతాకాన్ని పట్టుకున్న భారతీయులపై ఖలిస్థాన్ అనుకూల గ్రూపులు దాడి చేస్తున్న ఘటనకు సంబంధించిన వీడియోను బీజేపీ నేత మంజీందర్ సింగ్ సిర్సా షేర్ చేశారు. ఖలిస్థాన్ అనుకూల బలగాలు రాడ్లు పట్టుకుని భారత జెండాను పట్టుకున్న వ్యక్తులపై దాడి చేయడం కనిపించింది. ఈ సంఘటనలో ఐదుగురు గాయపడ్డారు. ఈ ఘటనను గమనించిన బీజేపీ నేత మంజీందర్ సింగ్ సిర్సా సంఘ వ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యకలాపాలతో దేశంలోని శాంతి, సామరస్యాలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నిస్తున్న సంఘ వ్యతిరేక శక్తులపై కఠినంగా వ్యవహరించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని మంజీందర్ సింగ్ సిర్సా ట్వీట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిని అరెస్టు చేసినట్లు విక్టోరియా పోలీసులు తెలిపారు. అరెస్టయిన ఇద్దరు వ్యక్తులు వారి 30 ఏళ్లలో ఉన్నారు. గాయపడిన ఐదుగురిని ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

## అమెరికా అగ్ర నేతలతో అజిత్ దోవల్ కీలక చర్చలు!



వాషింగ్టన్: జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇనిషియేటివ్ ఫర్ క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ (ఐసిఇటీ)పై అమెరికా భద్రతా సలహాదారు సుల్లివన్‌తో ఉన్నత స్థాయి చర్చలు జరపనున్నారు. అమెరికా అగ్రనాయకత్వంతో కూడా కీలక చర్చలు జరపనున్నారు. భారత్-అమెరికా అణు ఒప్పందం తర్వాత భారత్-అమెరికా సంబంధాలలో ఈ చర్చలు తదుపరి మైలురాయి కావచ్చని అధికారులు, విద్యావేత్తలుచ పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. సోమవారం నుంచి దోవల్ అమెరికాలో పర్యటించనున్నారు.

## దండయాత్రకు ముందు నాపై పుతిన్ దాడి బెదిరింపు: బోరిస్ జాన్సన్



లండన్: ఉక్రెయిన్‌లోకి రష్యా బలగాలను ఆదేశించే ముందు తనను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని క్షిపణి దాడి చేస్తామని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బెదిరించారని బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ పేర్కొన్నారు. సోమవారం ప్రసారం చేయబోయే కొత్త బీబీసీ డాక్యుమెంటరీ ప్రకారం గత ఫిబ్రవరి 24న దాడికి ముందు ఫోన్ కాల్‌లో ఆయనకు బెదిరింపు వచ్చింది. జాన్సన్, ఇతర పాశ్చాత్య నాయకులు ఉక్రెయిన్‌కు మద్దతిస్తున్న నేపథ్యంలో బోరిస్‌కు ఈ బెదిరింపు కాల్ వచ్చింది. 'మిమ్మల్ని బాధపెట్టాలనుకోవడం లేదు. ఒక్క క్షిపణితో ఒక్క నిమిషం మాత్రమే పడుతుంద'ని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హెచ్చరించినట్లు జాన్సన్ తెలిపారు.

## కన్జర్వేటివ్ పార్టీ ఛైర్మన్‌ను తొలగించిన సునాక్



లండన్: బ్రిటన్ పాలక కన్జర్వేటివ్ పార్టీ ఛైర్మన్ నదీమ్ జహావిని ప్రధాన మంత్రి రిషి సునాక్ ఆదివారం తొలగించారు. వ్యక్తిగత పన్ను వ్యవహారాల అంశంలో నదీమ్‌పై సునాక్ చర్య తీసుకున్నారు. రిషి సునాక్ ఆదేశించిన ఇటీవలి దర్యాప్తులో జహావి మంత్రిత్వ నియమావళిని 'తీవ్రమైన ఉల్లంఘన' చేసినట్లు వెల్లడైందని సునాక్ జహ్వీకి ఇచ్చిన లేఖలో తెలిపారు.

## పాక్‌లో రెండు వేర్వేరు ఘటనల్లో 59 మంది మృతి



ఇస్లామాబాద్ : పాకిస్థాన్‌లో ఆదివారం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో డజనుకు పైగా విద్యార్థులు సహా కనీసం 59 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మొదటి ప్రమాదంలో, బలూచిస్థాన్ ప్రావిన్స్ రాజధాని క్వెట్టా నుంచి సింధ్ ప్రావిన్స్ రాజధాని కరాచీకి 49 మందితో వెళ్తున్న బస్సు పిల్లర్‌ను ఢీకొని ఆపై లాస్బెలా ప్రాంతంలో మంటలు వ్యాపించే ముందు లోయలో పడిందని అసిస్టెంట్ కమిషనర్ లాస్బెలా హమ్జా అంజుమ్ తెలిపారు. లాస్బెలా సమీపంలో యు-టర్న్ తీసుకుంటుండగా వేగంగా వెళుతున్న బస్సు వంతెన పిల్లర్‌ను ఢీకొని లోయలో పడి మంటలు అంటుకుందని ఆయన మీడియాతో అన్నారు. వాయువ్య పాకిస్థాన్‌లో జరిగిన మరో దుర్ఘటనలో 10 మంది విద్యార్థులు జలసమాధయ్యారు. మదర్సా మిర్బాష్ ఖేల్‌కు చెందిన 7-14 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులు విహారయాత్రకు వెళుతుండగా ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లోని కోహట్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. తాండా డ్యామ్ సరస్సులో వారి పడవ బోల్తా పడిందని అధికారులు తెలిపారు.

## బైడెన్‌పై ట్రంప్ ధ్వజం

ఉక్రెయిన్, ఆఫ్ఘనిస్థాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విమర్శలు చేశారు. మాజీ యుఎస్ ప్రెసిడెంట్ 2024లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో మళ్లీ పోటీచేసేందుకు ట్రంప్ ప్రచారం ప్రారంభించారు. ముందస్తు ఓటింగ్ ఉన్న రెండు రాష్ట్రాలను సందర్శించింది. తన పోటీ నుంచి తప్పుకుంటున్నాననే వదంతులను ఆయన తోసిపుచ్చారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

చలికాలంలో ప్రయాణాలు చేయాల్సివస్తే బస్సు, కారులో చేయాలి. ద్విచక్ర వాహనంలో వెళ్లడం తగ్గించుకోవాలి. వెళ్లాల్సివస్తే తల, చెవులు కప్పిఉంచేలా క్యాప్ పెట్టుకోవాలి. క్యాప్ అందుబాటులో లేకుంటే కర్చీఫ్ చుట్టుకోవాలి.



# అందం, ఆరోగ్యానికి 'తులసి'

తులసి ఆకుల వల్ల కలిగే ప్రయోజనాల గురించి మనం వింటూనే ఉంటాం.. అటు అందానికి, ఇటు ఆరోగ్యానికి ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ క్రమంలో ప్రత్యేకించి జుట్టు, దంత సంరక్షణకు వీటిని ఎలా వాడాలో చూద్దాం. ఎండిన తులసి ఆకులను పొడి చేసి గాలి చొరబడని డబ్బాలో పెట్టుకోవాలి. రోజూ రాత్రి పడుకునే ముందు ఈ పొడిని నీళ్లతో కలిపి పళ్లపై పది నిమిషాలు రుద్దాలి. క్రమం తప్పకుండా ఇలా చేయడం దంత సంరక్షణకు సహకరిస్తుంది. తులసి చర్మం, దంతాలకే కాదు.. కేశ సౌందర్యానికి, ఆరోగ్యానికి కూడా ఉపయోగకరమే.



తలలో చుండ్రు, దురద, చిన్న చిన్న కురుపులు రావడం వంటి సమస్యలతో కొంతమంది బాధపడుతుంటారు. ఇటువంటి వారికి తులసి నూనె చక్కటి పరిష్కార మార్గం. దీనికోసం తులసి ఆకులను పొడి చేసి (సుమారు పది స్పూన్ల పొడి), ఆ పొడిని ఒక డబ్బా కొబ్బరి నూనెతో కలిపి వేడి చేయాలి. నూనె వేడెక్కడం మొదలయ్యాక అందులో కొన్ని మెంతులు వేయాలి. మెంతులు నూనెలో ఉడికిన తరువాత స్టవ్ ఆపేసి నూనెను చల్లార్చాలి. పొడిగా ఉన్న సీసాలో ఈ నూనెను భద్రపరచుకొని వారానికి రెండుసార్లు దీంతో మర్దనా చేసుకొని గంట తరువాత తలస్నానం చేస్తే సమస్య సులభంగా పరిష్కారమవుతుంది. మెంతులు, తులసి కలిసి ఉండడం వల్ల శిరోజాలు ఆరోగ్యవంతంగా కూడా తయారవుతాయి. రోజూ కొన్ని తులసి ఆకులను నమలడం వల్ల జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. తులసి ఆకులు, గుడ్డు తెల్లసొన కలిపి పేస్ట్‌లా తయారుచేసి 20 నిమిషాలు ముఖానికి పట్టించి కడిగేయాలి. వారానికి ఒకసారి ఇలా చేస్తే చర్మం బిగుతుగా మారి ముఖం కాంతిని సంతరించుకుంటుంది. తులసి రసాన్ని తాగడం వల్ల చర్మానికి, శిరోజాలకు, పళ్లకు చాలా మంచిది. అలాగే శరీరంలో వ్యాధినిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

## ఆరోగ్య చిట్కాలు

1 బ్యాక్టీరియా మీ ఆరోగ్యాన్ని దెబ్బతీయకుండా ఉండాలంటే చేతులు శుభ్రపరుచుకోవాలి. ముఖ్యంగా తినేముందు హ్యాండ్ వాష్ చేసుకోవడం మరవొద్దు.



2 వింటర్‌లో మీ చెవులకు, ముక్కుకు చలిగాలి తగలకుండా వస్త్రధారణ ఉండాలి. వేడి నీటితో స్టీమ్ చేయడం, వేడినీటిని పుక్కిలించడం చేయాలి. బయటకు వెళ్తే చెవులు, ముక్కు కవర్ చేసుకోవాలి.



3 వింటర్ మొదలైందంటే చాలు చర్మం పొడిబారడం మొదలవుతుంది. పెదాలు కూడా పగులుతుంటాయి. అందరూ ఎదుర్కొనే సమస్యే ఇది. స్కిన్ పొడిబారకుండా మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. కోల్డ్ క్రీమ్, పెట్రోలియం జెల్లీ రూపంలో వింటర్ క్రీమ్‌లు చాలా దొరుకుతాయి.

## హెల్త్ డెస్క్

### ఏది మంచి మాయిశ్చరైజర్?

మాయిశ్చరైజర్ ఏదైనా కృత్రిమ సువాసనలు, స్టెరాయిడ్‌లు, యూరియా, మినరల్ ఆయిల్స్, పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్ వంటి రసాయనాలు లేకుండా చూసుకోవడం ప్రధానం. పొడి చర్మం ఉన్నవారికి ఎక్కువ తేమ కావాలి. వీరు ఆయింట్‌మెంట్ తరహా క్రీములను ఎంచుకోవడం మేలు. హైలురోనిక్ యాసిడ్, డైమెథికాన్, గ్లిజరిన్, ప్రొటీన్లు ఉన్నవి మంచివి. నీటి ఆధారితమైనవి జిడ్డు చర్మం వారికి సరిపడతాయి. ఆల్ఫాహైడ్రాక్సీ యాసిడ్‌లు, సెరామిడ్‌లున్న నాన్ కమెడోజెనిక్ రకాలు వీళ్లకి సరైనవి. సాధారణ చర్మం ఉన్నవారు మరీ జిడ్డు, మరీ నీళ్ల తరహా కాని లోషన్లను వాడొచ్చు. ఏ తరహా చర్మమైనా క్రీముల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉండేలా చూసుకుంటే చర్మం ఆరోగ్యంగా, అందంగా కనిపిస్తుంది. ఉదయమైతే ఎస్‌పీఎఫ్ ఉన్నదీ, రాత్రి అయితే యాంటీ ఏజింగ్ గుణాలున్నవీ ఎంచుకుంటే మేలు. అలాగే తేమకే పరిమితం కాకుండా ప్రత్యేక అవసరాలు తీరేలా ఉందో లేదో చెక్ చేసుకోవడమూ ముఖ్యమే.

# దంత సంరక్షణకు మేలు చేసే లవంగాలు



లవంగంలేని మాంసాహార వంటకాలని ఊహించలేం కదా! మసాలాల్లో రారాజులాంటి లవంగానికి కేవలం ఘాటు రుచి మాత్రమే కాదు... బోలెడు ఆరోగ్య ప్రయోజనాలూ ఉన్నాయి. పంటి నొప్పి వచ్చినప్పుడు లవంగం నూనె వాడితే ఉపశమనంగా ఉంటుంది. లవంగంలోని నూనెలు.. పంటిపై బ్యాక్టీరియా విస్తరించకుండా చేసి, దంతాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. అందుకే లవంగ సుగుణాలున్న పేస్ట్‌ని వాడితే ప్రయోజనం. చురుగ్గా నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన మాంగనీస్, పీచు ఈ లవంగాల్లో అధికంగా ఉంటాయి. ఎముకలు బలంగా ఉండాలంటే లవంగాలని మోతాదు మేరకు ఆహారంలో తీసుకుంటే మంచిది. లైంగిక జీవితంలో ఎదురయ్యే సమస్యలకు లవంగాలు చక్కని పరిష్కారం. ముఖంపై నల్లని మచ్చలు, యాక్నెవంటివి తొలగిపోవడానికి చక్కని ఆహారం. కాచిన నీళ్లలో లవంగాలని వేసి మరిగించి దానికి కొద్దిగా తేనె, పెప్పర్‌మింట్ ఆయిల్ కలిపితే చక్కని మౌత్ ఫ్రెషనర్‌గా మారిపోతుంది.



# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

జపాన్‌లోని సినీ ప్రియులు మాకు మళ్లీ మునపటి రోజుల్ని గుర్తు చేశారు. మేము తిరిగి ఆ ఆనందాన్ని పొందేలా చేశారు. లవ్ యూ జపాన్, థ్యాంక్యూ"
- రాజమౌళి





1

ఎండీబీ సంస్థ టాప్ 10 ఇండియన్ మూవీస్ లిస్ట్‌ను ప్రకటించింది. 8.8 స్టార్ రేటింగ్‌తో 'జై భీమ్' తొలి స్థానంలో నిలిచింది.



## అలనాటి నటి జమున బయోపిక్‌లో మిల్కీ బ్యూటీ

అలనాటి అందాల తార జమున ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. జమున బయోపిక్‌ను తీసే ఆలోచనలో ఉందట తమిళ ఇండస్ట్రీ. ప్రస్తుతం ఈ వార్త ఫిల్మ్ సర్కిల్‌లో వైరల్ అవుతోంది. ఓ స్టార్ డైరెక్టర్ ఈ బయోపిక్ కు సంబంధించిన పనులు మొదలుపెట్టినట్లు సమాచారం. ఆసక్తికర విషయమేమిటంటే జమున పాత్ర కోసం మిల్కీ బ్యూటీ తమన్నాను ఎంపిక చేశారని టాక్ వినిపిస్తోంది. తమన్నా కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సావిత్రి బయోపిక్‌లో నటించి కీర్తి సురేశ్ సూపర్ సక్సెస్ అందుకుంది. మరి గడుసైన పాత్రలు, ముఖ్యంగా సత్యభామ పాత్రకు జీవంపోసిన జమున పాత్రలో తమన్నా ఎలా నటిస్తుందా.. అని అంతా ఎదురుచూస్తున్నారు.



## జపాన్‌లో 100 రోజులు పూర్తి చేసుకున్న ఆర్ఆర్ఆర్

ఈ మధ్య కాలంలో ఓ సినిమా నెల రోజులు ఆడిందంటే అది గొప్ప. 100 రోజులు ఆడితే అదో సంచలనం. తాజాగా 'ఆర్ఆర్ఆర్' అలాంటి సంచలనాన్నే సృష్టించింది. అది కూడా మన దేశంలో కాదు. మూడు వేల ఏడు వందల మైల్స్ దూరంలో ఉన్న జపాన్‌లో. నిజంగా ఇది తెలుగు ప్రేక్షకులు గర్వపడాల్సిన విషయమే. మన సినిమా పక్క దేశంలో వంద రోజులు ఆడిందంటే అది చిన్న విషయం కాదు. గతేడాది అక్టోబర్ 21న భారీ ఎత్తున రిలీజైన ఈ సినిమా అంతే భారీ స్థాయిలో ఓపెనింగ్స్ రాబట్టింది. తొలివారంలోనే రూ.4 కోట్లకు పైగా కలెక్షన్‌లు సాధించి.. ఫస్ట్ వీక్‌లో అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ సినిమాగా సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది.

# క్రీడలు

భారత్, న్యూజిలాండ్ 3వ టీ20 మ్యాచ్ ఫిబ్రవరి 1న జరగనుంది.




## జర్మనీదే హాకీ ప్రపంచకప్: షూటౌట్లో బెల్జియంపై గెలుపు

భారత్ ఆతిథ్యమిచ్చిన 2023 హాకీ ప్రపంచకప్‌ను జర్మనీ ఎగరేసుకు పోయింది. ఆదివారం హోరాహోరీగా సాగిన ఫైనల్లో జర్మనీ 5-4తో షూటౌట్లో డిఫెండింగ్ ఛాంపియన్ బెల్జియంను ఓడించింది. ఈ మ్యాచ్‌లో తొలి క్వార్టర్‌లోనే రెండు గోల్స్ ఇచ్చేసి వెనుకబడినా గొప్పగా పుంజుకుని జర్మనీ విజేతగా నిలవడం విశేషం. జర్మనీకిది మూడో ప్రపంచకప్. 2002, 2006లోనూ ఆ జట్టు ట్రోఫీ నెగ్గింది.

### రేపటి మ్యాచ్‌లు

ఇండియా x న్యూజిలాండ్
(సా.7.00 నుంచి)

# జయహెూ భారత్

## అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్ కైవసం

ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన భారత అమ్మాయిలు.. తొలిసారి నిర్వహించిన అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకున్నారు. ఫేవరెట్‌గా బరిలోకి దిగిన యంగ్ ఇండియా ఆదివారం జరిగిన ఫైనల్లో 7 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై ఘనవిజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 17.1 ఓవర్లలో 68 పరుగులకు ఆలౌటైంది. రియానా మెక్‌డొనాల్డ్ (19) టాప్ స్కోరర్ కాగా.. భారత బౌలర్లలో టిటాస్ సధు, అర్చనా దేవి, పార్శవి చోప్రా తలా రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో యంగ్ ఇండియా 14 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసింది. గొంగడి త్రిష (24), సౌమ్య తివారి (24), కెప్టెన్ షఫాలీ వర్మ (15) రాణించారు. టిటాస్ సధుకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ గ్రేస్ స్క్రీవెన్స్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి. మహిళల విభాగంలో ఇప్పటి వరకు భారత జట్టు ఒక్క ఐసీసీ టోర్నీ కూడా గెలువలేకపోగా.. ఇప్పుడు బాలికలు ఆ లోటు తీర్చారు. అండర్-19 ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత జట్టుకు బీసీసీఐ రూ.5 కోట్ల నజరానా ప్రకటించింది.



# ముస్లింల సంక్షేమాన్ని మేనిఫెస్టో పొందుపరుస్తాం!

## టిడిపి అధికారంలోకి రాగానే విదేశీవిద్యను పునరుద్ధరిస్తాం
## ముస్లిం మైనారిటీలతో భేటీలో యువనేత నారా లోకేష్





వచ్చే ఎన్నికల్లో ముస్లింలకు అవసరమైన సంక్షేమాన్ని మేనిఫెస్టోలో పొందుపరుస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారాల లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా పలమనేరు నియోజకవర్గం వి.కోట ఆఘా కల్యాణమండపం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో మైనారిటీ ప్రముఖులతో లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముస్లింల సంక్షేమానికి గత ఐదేళ్ల టీడీపీ పాలనలో 12 వందల మంది ఉర్దూ టీచర్లను నియమించాం. విదేశీ విద్యను ముస్లింలు ఎందుకు చదవకూడదన్న ఉద్దేశ్యంతోనే ముస్లింలకు చంద్రబాబు ప్రవేశపెట్టారు. జగన్ వచ్చాక విదేశీ విద్య ఎందుకంటూ నిలిపివేశారు. గతంలో తాము విదేశాలకు పంపిన విద్యార్థులకు విదేశీవిద్యను నిలిపివేయడంతో వారు అప్పులు చేసి విద్యను కొనసాగించాల్సి వచ్చింది. టీడీపీ అధికారంలోకి రాగానే విదేశీ విద్యను మళ్లీ తీసుకొస్తాం. టీడీపీ హయాంలో నిర్మాణంలో ఉన్న హజ్ హౌస్ లు వైసీపీ వచ్చాక నిలిపేసింది. మసీదుల మరమ్మతులకు ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయడం లేదు. అమరావతి కోసం మండలిలో పోరాడుతున్నప్పుడు షరీఫ్ ను అవమానించారు. గౌరవం మాటల్లోనే కాదు..మనసులోనూ ఉండాలి. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే వి.కోటలో డిగ్రీ కాలేజిని నిర్మిస్తాం. మైనారిటీలకు కేటాయించిన రెసిడెన్షియల్ కాలేజీని కూడా పూర్తి చేస్తాం.

**ముస్లింసోదరులకు అండగా నిలచిన పార్టీ టిడిపి**



టీడీపీ ఆవిర్భావం నుండి ముస్లింలు అండగా ఉంటూ వస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ముస్లిం సోదరులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ముందుకు తీసుకెళ్లింది. ముస్లింలకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వం.అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతిని చేసింది తెలుగుదేశం పార్టీ. ఉర్దూ యూనివర్శిటీ ఏర్పాటు, ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేశాం. జగన్ కు మైనార్టీలు ఎందుకు ఓటువేయాలి? వక్ఫ్ బోర్డు ఆస్తులు



అన్యాక్రాంతం

చేస్తున్నందుకా? విదేశీ విద్య ఆపినందుకా? మైనారిటీ నిధులను పక్కదారి పట్టించినందుకా? షాదీ ముబారక్ ఎత్తేసినందుకా? ఇస్లామిక్ బ్యాంక్ హామీని అమలు చేయనందుకా?

**ముస్లింల కోసం న్యాయపోరాటం చేసింది టిడిపినే!**

ముస్లిం రిజర్వేషన్లపై సుప్రీంలో వాదనలు జరిగితే రాష్ట్రం తరపున కనీసం లాయర్ ను పెట్టలేదు. సొంత నిధులతో మనం లాయర్లను పెట్టి వాదనలు వినిపించాం. టీడీపీ 5 ఏళ్ల పాలనలో ఏ ముస్లింపైనా దాడి జరగలేదు. రాజకీయాల కోసం ప్రజల్లో విభజన తెచ్చి చిచ్చు పెడుతున్నారు. రాజకీయంగా రిజర్వేషన్ల అంశం అన్ని పార్టీలు కలసి మాట్లాడుకోవాలి. కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తోందని రేషన్ కార్డ్ తీసేస్తున్నారు. రేషన్ కార్డు లేకుంటే పెన్షన్ తీసేస్తున్నారు. రాష్ట్రంలో 6 లక్షల పెన్షన్లు తీసేశారు. చంద్రన్న బీమా పథకానికి పేరు మార్చారు కానీ నిధులు కేటాయించలేదు.

**జగన్ రెడ్డి హయాంలో ముస్లింలపై పెరిగిన వేధింపులు**

కులం, మతం, పార్టీ చూడకుండా సంక్షేమం అందిస్తానని పాదయాత్రలో చెప్పి అధికారంలోకి వచ్చాక కులం, మతం, పార్టీని చూసి పథకాలు ఇస్తున్నారు. సునీల్ అనే వైసీపీ నేత కూతురు చదువులో వెనకబడిందని, బాగా చదవే మిష్పాకు టీసీ ఇచ్చి పంపాలని ప్రిన్సిపాల్ ను బెదిరించడంతో మిష్పాను బయటకు పంపారు. దీంతో ఆ చిన్నారి ఆత్మహత్య చేసుంది. హాజీరా అనే అమ్మాయిని వైసీపీ నేతలు మానభంగం చేసి హత్య చేశారు. మస్జిద్ భూముల ఆక్రమణపై పోరాడితే నరసరావుపేటలో ఇబ్రహీం అనే వృద్ధున్ని నడిరోడ్డుపై నరికిచంపారు. వైసీపీ అరాచకాలపై మాట్లాడితే కేసులు పెడుతున్నారు. రాష్ట్రంలో అమలయ్యేది అంబేద్కర్ రాజ్యాంగం కాదు..రాజారెడ్డి రాజ్యాంగం. నంద్యాలలో అబ్దుల్ సలాంను వేధించారు. దీంతో కుటుంబం అంతా రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకుంది. దీనిపై మండలిలో ఛైర్మన్‌ను అడిగితే సీబీఐకి ఇచ్చామని అబద్ధాలు చెప్పారని లోకేష్ పేర్కొన్నారు.

**వైసీపీ దుర్మార్గాలను అరికట్టేందుకే యువగళం పాదయాత్ర**

**- మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాక్ అహ్మద్**

వైసీపీ దుర్మార్గాలను అరికట్టేందుకే యువగళం పాదయాత్ర. తాడేపల్లి ప్యాలెస్ ను కుప్ప కూల్చేందుకే కుప్పం నుండి యువగళం పాదయాత్ర. వైసీపీ నేతల కారణంగా మిస్బా ఆత్మహత్య చేసుకుంటే కనీసం పరామర్శించకుండా ఈ సీఎం తాడేపల్లిలో పడుకున్నాడు. మిస్బా కేసుపై ఈ ప్రభుత్వం ఇంత వరకూ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. నరసరావుపేటలో ముస్లింల మధ్య చిచ్చుపెట్టి వక్ఫ్ భూములు కోసం పోరాడిన ఇబ్రహీంను చంపించారు. గోపిరెడ్డీ..నీకు తండ్రిలేడా? ముస్లిం యువతి హాజీరాను చంపేశారు. వైసీపీ నేతలు కబ్జాలకు పాల్పడుతున్నారు. కొందరు పోలీసులు వైసీపీ నేతలు ఏం చెప్తే అదే చేస్తున్నారు.

**చంద్రబాబును సీఎం చేసేందుకు ముస్లింలు కృషి చేయాలి**

**-పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఏ షరీఫ్**

చంద్రబాబును సీఎం చేసేందుకు ముస్లింలంతా కృషి చేయాలి. యువగళం ద్వారా ముస్లింలతో మమేకమవడం వి.కోట నుండే ప్రారంభమైంది. జగన్ రెడ్డి అన్ని రకాలుగా ముస్లింలను మోసం చేశారు. ఇంతటి మోసాన్ని గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేదు. ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం ఎలాంటి సహకారమూ అందించడం లేదు. ముస్లింల విద్యావికాసం కోసం చంద్రబాబు రూ.2 వేల కోట్లు కేటాయించారు. హజ్ యాత్ర, ఉర్దూ భాష అభివృద్ధిని జగన్ ప్రభుత్వం మర్చిపోయింది. వైసీపీ ముస్లింల వ్యతిరేక ప్రభుత్వం. చంద్రబాబు సీఎం అయితే ముస్లింలకు స్వర్ణయుగం. మన కష్టాలు తెసుకునేందుకు లోకేష్ యువగళం యాత్ర



చేపట్టారు.

**ముస్లింల సమావేశంలో అభిప్రాయాలు**

**సైపుల్లా:** గ్రామాల్లో వాలంటీర్లదే రాజ్యమైంది. వాళ్లు చెప్పిన వాళ్లకే పథకాలు అందిస్తున్నారు. మా ముస్లింల ఇళ్లకు రావడం లేదు. ముస్లింలపై వైసీపీ నేతల దౌర్జన్యం ఎక్కువైంది.

**అమానుల్లా:** చట్ట సభల్లో ముస్లింల ప్రాధాన్యం పెరిగేలా చర్యలు తీసుకోవాలి. మాకంటూ నాయకుడుంటే మా సమస్యలు చెప్పుకోగలం. ముస్లింలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించడం టీడీపీ ద్వారానే సాధ్యమవుతుంది.

మబీనా బేగం: టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చే రంజాన్



తోఫాను జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రద్దు చేశారు. కుటుంబాలు పోషించుకోవడం కష్టంగా ఉంది. తోఫాతో పండుగ రోజు కడుపునిండా తినేవాళ్లం. ఇప్పుడు నిత్యవసర ధరలన్నీ పెరిగాయి. అమ్మఒడి ఇచ్చి..నాన్న బుడ్డి ద్వారా లాగేస్తున్నారు.

**ఆదిల్:** విదేశీ విద్యను ఈ ప్రభుత్వం నిలిపేసింది. గత ప్రభుత్వ హయాంలో విదేశాలకు వెళ్లిన వాళ్లకు నిధులు మంజూరు చేయకపోవడంతో అక్కడే ఉండిపోయారు. అప్పులు చేసి సొంతూళ్లకు వస్తున్నారు. ముస్లింలు పిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించడం లేదు. టీడీపీ ప్రభుత్వం రాగానే మళ్లీ విదేశీ విద్యను అమలు చేయాలి.



చైతన్యరథం

https://www.telugudesam.org/

# యువగళం 4వ రోజు దృశ్యాలు





















